Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర.

# ఆంధ్రపత్రిక

300108

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS, FRIDAY, 19-5-1944 No. 42

# జిన్నాకు గాంధిజీ సూటిప్రశ్న

## మతసమస్యా పరిష్కారానికి సమిష్టి ప్రయత్నం ఎందుకు చేయరాదు?

### కారాగారమునుండి ముస్లింలీగ్ నాయకునికి మహాత్ముడు వ్రాసినలేఖ

బొంబాయి, మే 18:

1943 సంవత్సరం మే 4 వ తేదిన గాంధిమహాత్ముడు ముస్లింలీగు అగ్రగణ్యుడగు జిన్నాగారికొక లేఖను పంపియుండిరి. జిన్నాతో సంభాషణలు జరుపవలెనని కోరుచు కాంగ్రెసు నాయకుడు అల్లామా మస్రీకిగారు గాంధిమహాత్మునకు ఒక లేఖ పంపిరి. గాంధిగారి కార్యదర్శి స్యారీలాల్ గారు ఈలేఖకు ప్రత్యుత్తరమిచ్చుచు ఇప్పుడుకూడ మహాత్ముని ధోరణి అదేవిధముగ నున్నదని తెలిపిరి.

#### జిన్నాకు మహాత్ముని లేఖ

డిటెన్షనుకాంపు 4 మే 1943.

ప్రియమైన క్వాయిడ్ అజాముగారికి,

నిర్బంధంలో నేను చదువతలచిన పత్రికల పట్టికను ఇవ్వవలయునని ఇటీవల ప్రభుత్వవారు నన్నుకోరగ, ఈ పట్టికలో 'డాన్' పత్రిక పేరును నేను చేర్చితిని. ఆదిమొదలు క్రమముగ నాకీ పత్రిక సప్లయి చేయబడుచున్నది. ఈ పత్రికను నేను అతి శ్రద్ధతో చదువుచున్నాను. ముస్లింలీగు వార్షిక సమావేశమునకు సంబంధించిన వివరములను ఈ పత్రికలో చదివితిని. నేను మీకొక లేఖవ్రాయవలెనని ఈ వార్షికసమావేశంలో మీరు నన్నుద్దేశించి ఒకసూచన గావించిరి. ఈ సూచనను ఆధారంగ నాకొక [illegible] లేఖ వ్రాయుచున్నది.

మీ సూ[illegible] ప్రజల సమ్మతి [illegible] సంభాషణలు జరుపుటకన్న మన ముఖ్యులమధ్య ప్రత్యక్షముగ ముఖాముఖి సంభాషణలు జరుపుటలో విజయమును సూచించుచున్నారు ఈ విషయములో మీరు గావింపగల ఏర్పాటులను నేను అంగీకరింప సిద్ధముగ నున్నాను.

ఈ లేఖ మీకు అందచేయబడునని యు, మీరు నా సూచనను అంగీకరించెదరనియు, మిమ్ములను నేను కలసికొన ప్రభుత్వమువారు అవకాశము కలుగజేయుదురని యు నేను నమ్ముచున్నాను.

ఈ సందర్భంలో ఒకవిషయమునుగూర్చి ప్రస్తావించుట భావ్యమని తోచుచున్నది మీరు నన్నుద్దేశించి గావించిన సూచనలలో ఒక పరతుయున్నది నా హృదయం మారినగాని నేను మీకు లేఖ వ్రాయకూడదని మీ ఉద్దేశమా? మానవుల హృదయములలోని భావాలు ఛగవంతునికి మాత్రమే గదా తెలియును.

నాలోని మంచి చెడ్డలను లోపాలోపాలను పాటింపక నాతో సంప్రదింపులు జరుపవలెనని నా సూచన.

సాంఘిక ఐకమత్యము సాధించుటకై కంకణము కట్టుకొనిన ఇరువురు వ్యక్తుల వలె మనము ప్రత్యేకంగ సమావేశమై ఎందులకు చర్చలు జరుపకూడదు? మనము గావించుకొను నిర్ణయమును ఇతరులు అంగీకరించునట్లు ఉభయులము కలసి ఎందులకు ప్రయత్నింప కూడదు?

సద్భావముతో,

యం. కె. గాంధి,

#### గాంధిజీ స్థితి

డా॥ గజ్జార్ ప్రకటన

బొంబాయి, మే 18:

గాంధిజీ ఆరోగ్యాన్ని గురించి డా॥ గజ్జార్ గారు యునైటెడు ప్రెస్ విలేఖరికి ఇలా తెలియజేస్తున్నారు:

మహాత్ముడు విడర్జించిన మలాన్ని పరీక్షించగా, ఆయన పేగులలో కొంకిపురుగులు వున్నట్లు తేలింది. ఇంతే కాని గాంధిజీ గ్రహణీవ్యాధి (దీగట విరేచనాలు) వల్ల బాధపడడం లేదు. ఈ కొంకిపురుగు ప్రమాణం రక్తంలోని ఎర్రఅణువుప్రమాణానికి మూడు నాల్గు రెట్లు ఎక్కువగా వుంటుంది. పేగులలో నుంచి ఈ పురుగు మలంతో పాటు వెలుపలికి వచ్చి చుట్టచుట్టుకుపోతుంది. ఈ పురుగులు పేగులలో విపరీతంగా ఉత్పత్తి అవుతుంటవి. వీటిసంఖ్యబాగా పెరిగినట్లయితే రక్తక్షీణత, అజీర్ణవ్యాధి, బుద్ధిమాంద్యంఏర్పడుతవి. చిన్నపేగులలో కొంకిమాదిరిగా పక్కకు అతుక్కొని వుంటవి కాబట్టి

4 వ పేజీ చూడుడు

#### గాంధిజీకి గాత్ర కాలక్షేపం

రామ్‌మనోహర్ లేదితరులు చేశారు

బొంబాయి, మే 17:

మాస్టర్ మనోహర్ బార్వే ఆయన బృందం (ఆతని సోదరి శ్రీమతి కళే, రామ్ మరాఠేకూడా వున్నారు) గాంధిజీ సద్దరువెల్లి ఈ సాయంత్రం గాత్రంపాడి వినిపించారు. మహాత్ముడు ఒక చిన్న కాగితం ముక్కమీద "చాలా హాయినిచ్చింది" అని వ్రాసి చూపించాడు. మనోహర్ బార్వేను మహాత్ముడు గురుతుపట్టాడు ఇతడు కీ॥ శే॥ ప్రొఫెసరు బార్వేకుమారుడు "చిన్న కన్నవాడుగా వుండగా ఆతడిపాట నేను విన్నాను" అన్నాడు గాంధిజీ. ఒక చిన్ని డోలు పుల్లతో రంపంమీద మనోహర్ ఎంతో హాయిగా వాయించి గాంధిజీని సంతోషపెట్టాడు. యు. ప్రె,

# హిట్లర్ శ్రేణి వద్ద మిత్రసేన

## కాసినోలోను శత్రుసేనలు ఖాళీచేసినవి

లండను, మే 17:—మిత్రసేనల గస్తీదళాలు అరన్కి పీఠభూములను దాటి ఆదోల్ఫ్ హిట్లరు రక్షణశ్రేణులను సమీపించుచున్నవని ఇటలీలోని మిత్రమండలి కేంద్రమునుండి ఒకప్రకటన గావింపబడినది.

కాసినోకు వెనుకవైపునున్న రోమునకు పోవుమార్గమును మిత్రసేనలు సమీపించినవనియు, దీనివల్ల కాసినోకు ఉపద్రవం అధికమైనదనియు రూటరు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు.

భారతసైనికులు పిగ్నటారో నగరం ప్రవేశించినట్లు మరొక వార్త వచ్చినది.

కాసినో పిగ్నటారోల మధ్య మిత్రసేనలు మరి నాలుగుమైళ్లదాక గజముల దూరం ముందుకు నడచినవనియు, కాసినో వెనుకవైపు నుండి రోమునకు పోవురోడును సమీపించుచున్నవనియు, ఈ రోడువైపుకి మిత్రమండలి పిరంగిగుండ్లు ప్రేల్చబడుచున్న వనియు యుద్ధరంగమునుండి వచ్చిన వార్తలవల్ల విదితమగుచున్నది. జర్మనులు తమశక్తి కొలది ప్రతిఘటించుచున్నారు. గాని మిత్రసేనల పురోగమనాన్ని వీరు ఆపజాలకున్నారు. మిత్రసేనలు మరికొన్ని గజాలు ముందుకు నడచి రోమునకుపోవు మార్గాన్ని స్వాధీనపరచుకొనినచో కాసినోలోనున్న జర్మను సేనలు ఛేటాయింపబడును. రోడునుండి ఫస్లయిలను చేర్చుటకు వీలుండదు. కాసినోను ఈవిధంగ చక్రబంధం ఏర్పడిన కెస్సర్లింగుగారు ఈ ప్రాంతమునందున్న సేనలను మరొక సురక్షిత ప్రదేశమునకు చేర్చవచ్చును. అట్లు కాక తుదివరకు పోరాడవలెనని కెస్సర్లింగుగారు నిర్ణయించినచో, పర్వతగ్రామలపై శత్రుసేనలు స్థావరముల నేర్పరచుకొని యుండుటచే మిత్రసేనలు ఈ పర్వతములను చుట్టుముట్టి శత్రువు పూర్తిగ లొంగిపోవువరకు ముట్టడి సాగింపవలసి యుండును.

#### పిగ్నటారో పతనం

పిగ్నటారో నగరం భారత సేనల వశమైనట్లు నిన్నటిదినం ప్రకటింపబడినది. ఈ నగరం కాసినోకు వాయవ్యంగ 6 మైళ్ల దూరంలో టిరిలోయ ప్రాంతమునందలి పీఠభూమిపై నున్నది. కాసినోనుండి

(4-వ పేజీ చూడుడు)

# లొయాంగ్ నగరవీధులలో భీకరపోరాటం

చుంకింగు, మే 17:

రాయిటర్సు ప్రత్యేక విలేఖరి యిలా వ్రాస్తున్నాడు: చైనా సైరుతిదిశన బర్మారోడుకు ఉత్తరాన దక్షిణానకూడా జపాను తిరుగుబాటులు ఫీకరంగా జరిగినయి. అందువల్ల అక్కడ సాల్వీన్ నదికి పశ్చిమముగా ఉండే చైనాసేనలు కొంచం వెనక్కు తగ్గినవి. వారి అగ్రసేనలు స్టిల్వెలో సేనలకు 120 మైళ్లలో ఉన్నయి.

లంగాయి రైల్వేపైవున్న లోయాంగ్ వద్ద పరిస్థితి చాలా కష్టంగా వుంది. లోయాంగ్ వీధులలోను పొలిమేరలలోనుకూడా భీకరంగా యుద్ధం జరుగుతున్నది. సోమవారంనాడు శత్రుసేనలు పట్నంలో ప్రవేశించినయి. దక్షిణ హోనానులో కియోషన్ అనే పట్నాన్ని చీనాసేనలు పట్టుకొన్నాయి.

సాల్వీన్ నదిని దాటిన చైనాసేనలు సైరుతిగా ముందుజవేస్తున్నయి మంగళవారం ఉదయం మెయిమిన్ కనుమలోని చియాటో చింపట్టుకొన్నయి టాటంగ్ జేపైకి విజృంభించినయి అక్కడి శత్రుసేనల చక్రబంధంలో చిక్కుకొనేట్టు ఉన్నయి. మరియొక సేన హుపాన్ చేరింది. సాల్వీన్ రంగంలో అనేక శత్రుదాడులను చైనాసేనలు తిరగగొట్టినయి ఇపుడు జపానువారు విజృంభించి బావుకొన పోయే పంటలు గాని దోచుకొని పోయే పశ్రీకములు గాని ఏమీలేవు. (రాయిటర్సు.)

# 'బేషరుగా శత్రువు లొంగబాటు' లేదా?

సంధిసూచనల చర్చలో కామన్సుసభలో ప్రశ్న

లండను, మే 17:

నేడు సంధిసూచనల విషయమై కామన్సులో జరిగిన చర్చ సందర్భంలో కామన్వెల్తు పార్టీ సభ్యుడు లెఫ్టినెంట్ లాసన్ బ్రిటిషు విదేశాంగమంత్రిని ఈ విధంగా ప్రశ్నించాడు: "బేషరుగా శత్రువు లొంగిపోవలెననే సూత్రాన్ని వదలుకున్నట్లేనా?" ఆ అభిప్రాయం లాసన్ గారికి ఎందువల్ల కలిగెనో మరి తనకైతే తెలియదని ఈడెన్ బదులు చెప్పాడు.

అమెరికా ప్రభుత్వానికి సంధి సూచనలను బ్రిటను తెలియజేసిందా? అని లాసను మొదట ప్రశ్నించాడు. యుద్ధవిరమణ పరతులను గుర్తించే గనక లాసను అడిగేపక్షంలో, వాటిని యూరప్ సహకార సంఘానికి పంపడమైనదని ఈడెను సమాధానమిచ్చాడు. ఆ సహకార సంఘంలో అమెరికా ప్రతినిధి ఒకరున్నారు. అంతేగాని సంధి సూచనలను వేటినీ అమెరికాకు బ్రిటను తెలియజేయలేదని ఈడెను ప్రకటించాడు.

# మైహలోవిచ్ శత్రుపక్షం వాడా?

కామన్సులో ప్రశ్నోత్తరాలు

లండను, మే 17:

జనరల్ మైహలోవిచ్ జర్మనులతో [illegible] పడిపోడని, కాని బ్రిటిషు [illegible] వలువలను కనుబరిచినట్లు [illegible] ప్రకటించిన [illegible] ఎందువల్లనో? అని ఈడెను మంత్రి నుద్దేశించి ఒక సభ్యుడు వేసిన ప్రశ్నకు సమాధానంగా బ్రిటిషు విదేశాంగ మంత్రి ఇట్లన్నాడు: "విలెబిట్, బహిరంగ ప్రకటన అంటే, అదే ప్రకటనో? విదేశాంగ కార్యాలయంలో ఆతడిని నేనుగాని, మరెవరుగానీ చూడలేదు. కాగా, ఈదేశములో ఆతడి పని మిలిటరీ సంబంధంగాని, రాజకీయం కాదు."

జాఫ్రీ హాండన్ (లిబరల్): "మిత్రమండలికి విరుద్ధంగా ('కాదు', 'కాదు' అని కేకలు), జర్మనీ పక్షాన మైహలోవిచ్ సేనాని పోరాడుతూ వుండగా, మరి ఆతడిపట్ల గల బ్రిటిషు నైఖరిలోని అసందిగ్ధతను తొలగించడానికి ఇది సమయం కాదా?"

ఈడెన్, "ఈ విషయంలో ఇంత ఖండితంగా మాట్లాడడానికి హాండన్ గారికి సులభంగానే వుండవచ్చునుగాని, నాకు తెలిసిన సంగతులను బట్టి, అంత నిర్ధారణగా ఆ విషయం చెప్పివేయడం సులభం కాదు. ఇది అతిక్లిష్టమైన వ్యవహారం."

అ. ప్రె. యుద్ధ విలేఖరి మంకేకర్ ఇట్లా వ్రాస్తున్నాడు: కొహిమాలో క్షతగాత్రులైన మన యోధులు కొందరు రెండువారాలు చాలా ధీరత్వంతో కిమన్నాస్త్రిగా లేమ గోతులలో కాలక్షేపం చేశారు అంగుళాలు చాలాముందికి మళ్లీ గాయాలు తగులుట మో ఇంతేత నుండ్లవర్షమునకు గురిఅయి మరణించుటమో జరిగింది సమయానికి గుర్ఖా సేనలు, భారతసేనలు బ్రిటిషు సేనలువచ్చి ముట్టడిలోనున్న మనసేనలకు విమోచన నిచ్చినయి. ఆనాటితో కొహిమాయుద్ధం తిరిగిపోయింది. అంతవరకు దెబ్బకొచుపుంటూన్న మనం దెబ్బవేసేస్థితిలోకి వచ్చేశాం.

ఏప్రిల్ నాల్గవతేదీన వాడు వచ్చాడు. సరిగ్గా చెల్లాళ్లకే వాడిచేతుల్లోంచి మన స్థానాన్ని లాక్కోటానికి మనం పెద్ద దెబ్బలు కొట్ట నారంభించాం. మనపోటు వాటంగా పడినకొద్దీ వానిపాట్లు వాడే తెలుసుకో జొచ్చాడు. పదిరోజులపాటు అదేపనిగా వాణ్ణి మన ఫిరంగిదళం దంచివదిలి పెట్టింది. ఇక మన పదాతిదళం, టాంకుదళం వాని బంకర్లపని పట్టించినయి కాని-పదేపదే మనవాళ్లను తరిమికొట్టగా కొట్టగా చివరకు మనం కొలనిలువ దొక్కుకోగలిగాం. ఈ శత్రుసంహార కార్యంలో వైమానికదళం బాగా తోడ్పడింది. ఆరుకొండలూ మనచేతుల్లోపడ్డాయి.

చెనకముట్టడిలో కట్టుపడినానని నేను చెప్పిన డెప్యూటీ కమిషనరును ఇవాళ చూశాను. మెహంపడగొట్టినట్లుంది. కాకిలాగూ, తెల్లదొక్కా తొడుక్కున్నాడు. నేను అక్కడ వుండగానే ఒక నాగాయువకుడు వచ్చి ఆయన సలహా తీసుకపోయాడు. కొహిమా యుద్ధంలో ఈయన బంగారాకు వచ్చినంత ప్రచారం దేనికీ రాలేదు. శత్రుబలాధిక్యతకల్ల ముందు మనం వెనక్కు తగ్గాం తరు

4 వ పేజీ చూడుడు

# టాంజీర్‌లోని నాజీ ఏజెంట్ల తొలగింపు

## స్పానిష్ ప్రభుత్వ సూచనకు జర్మనీ అంగీకారం

### కామన్సుసభలో బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈడెన్ ప్రకటన

లండను, మే 17:

టాంజీర్‌లోని జర్మను కాన్సల్ జనరల్ కార్యాలయాన్ని తక్షణమే మూసివేయడం అవసరమని స్పానిష్ ప్రభుత్వం అందజేసిన నిర్ణయానికి జర్మను ప్రభుత్వం అంగీకరించిందని స్పానిష్ విదేశాంగ మంత్రి బ్రిటిషు అధికారులకు తెలియజేశాడట. ఈ విషయాన్ని బ్రిటిషు విదేశాంగమంత్రి ఆంథొనీ ఈడెను కామన్సుసభలో ఈరోజు ప్రకటించాడు.

ఆంథొనీ ఈడెను ఇంకా ఇలాకూడా తెలియజేశాడు: "టాంజీర్‌లోని జర్మను కాన్సల్ కార్యాలయంపైవున్న డాలును, పతాకాన్ని తొలగించి వేస్తున్నారు. తొలగించివేయడం బహుశా ఇప్పటికే పూర్తి అయివుంటుంది. ఈ విషయంలో ఏమాత్రం ఆలస్యం జరగకూడదనే సంగతి బ్రిటిషు ప్రభుత్వానికి తెలిసినదే. బ్రిటన్, అమెరికా, స్పెయినులమధ్య "వుల్ఫ్‌రామ్" ఎగుమతి విషయమైజరిగిన ఒడంబడికలోని పరతుల ఆచరణను గురించి మాడ్రిడ్ నగరంలో బ్రిటిషు, అమెరికన్, స్పానిష్ నిపుణులు సమాలోచనలు జరుపుతున్నారు. మిగతా ఇటాలియన్ నౌకల విడుదలను గురించి స్పానిష్ ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది. స్పెయినునుంచి జర్మన్ ఏజెంట్లను పంపించివేసే సమయమైనకూడా స్పానిష్ ప్రభుత్వం చాలా కార్యకలాపాన్ని సాగించింది.

మాడ్రిడ్‌లోని జపానురాయబార కార్యాలయానికి చెందిన కొందరు ఉద్యోగులు ఇటీవల టాంజీర్‌లో వుంటూవచ్చారు. వారుకూడా అక్కడినుంచి ఖాళీచేయడం అవసరమని స్పానిష్ప్రభుత్వం జపాన్ ప్రభుత్వానికి తెలియజేసింది."

టాంజీర్‌నుంచి జర్మను కన్సల్ వెళ్లిపోతే, ఇక అక్కడ జర్మను దేశస్థు లెవరు వుండనట్లే కదా అని కన్సర్వేటివ్ సభ్యుడు కెప్టెను బమ్మాన్స్ ప్రశ్నించాడు.

ఈడెను: "టాంజీర్‌నుంచి వెళ్లిపోవలసిన జర్మన్ ఏజంట్ల జాబితా తయారు చేయబడింది దీన్ని స్పానిష్ ప్రభుత్వానికి అందజేస్తున్నాము."

#### పతాకం తొలగింపు

టాంజీర్, మే 17:—

టాంజీర్‌లోని జర్మను కాన్సల్ కార్యాలయంపైవున్న పతాకం, డాలు మొదలైనవి అర్ధరాత్రి తొలగించబడినవి.

# న్యూగినీలో మిత్రబల విజృంభణ

లండను, మే 17:

నైరృతి పసిఫికు రంగంలో ఐటాపే వద్ద మిత్రరాజ్యబలములు విజృంభించినవి. ఏప్రిలు 22 వ తేదీ నుండి దండయాత్ర బలములు ఇక్కడ సమయంకొరకై కాచుకొనివున్నవి. ఐటాపేవునికి న్యూగినీ ప్రాంతంలో.

#### భారతవిద్యార్థులకు ఇంగ్లండులో వసతులు

లండన్, మే 17:

ఇండియానుండి ఉన్నతవిద్య నభ్యసించడానికి ఉన్నత సాంకేతిక శిక్షణను పొందడానికి వచ్చే విద్యార్థులకు, సందర్భములు అనుకూలించగానే, కోరతగిన వసతులు ఏర్పాటు చేయబడగలవని నేడు కామన్సు సభలో ఇండియామంత్రి ఎమెరీ ప్రకటించాడు.

# త్వరలోనే గాంధిజీ ఒకప్రకటన చేయవచ్చు

## ప్రస్తుత పరిస్థితులను శ్రద్ధతో పరిశీలించుతూవున్నారు

### భవిష్యద్విధానంగురించి రాజప్రతినిధి వైఖరి

(స్వకీయ విలేఖరి)

బొంబాయి, మే 18:— గాంధిజీ త్వరితగతినే ఆరోగ్యాన్ని పొందుతూవున్నారు. మానసికలాఘవంకూడా వృద్ధి అవుతూవున్నది. మరొక 9 రోజులలో మౌనవ్రతం ముగుస్తుంది. ఈలోపున దేశపరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి, ఏదోవొక నిర్ణయానికి రాగలుగుతారు. రాజప్రతినిధి కార్యవర్గంలో మొదటిశ్రేణికి చెందిన రాజకీయవేత్తలేని కొరత ప్రస్తుతం బాగా అనుభవానికి వస్తున్నది. లేకుంటే రాజప్రతినిధి, గాంధిజీని విడుదలచేసిన తరువాత నెనరుగల పని నేదైనా చేయవలసిందని ప్రోత్సహించి యుండెడివారు.

అధినివేశముల ప్రధానులసభలో భారతీయప్రతినిధులు కాశ్మీర్ రాజు, సర్ ఫిరోజిఖాన్ నూన్‌గారలు, భారతదేశం బ్రిటిష్‌సామ్రాజ్యంలోనే ఉండిపోతుందనీ, యుద్ధప్రయత్నములకు భారతదేశం మనస్సాన్నెంతో తోడ్పడుతూవుందనీ పాటలుపాడుతూవుంటే, ఇకముందు తాను ఏమిచేయాలి, అనేవిషయంలో రాజప్రతినిధి వేవెల్ ప్రభువు ఎట్టినిర్ణయానికీ రాలేదు.

మౌనవ్రతం పరిసమాప్తికాగానే గాంధిజీ తన అభిప్రాయములను తెల్పుచు ఒకప్రకటననైనాచేయవచ్చు లేదా పత్రికావిలేఖరుల సభలో బయటపెట్టడమైనా చేయవచ్చునని ఇచట తలచుచున్నారు.

ఈలోపున అటు లండన్ ప్రభుత్వవర్గాలు, ఇటు ఢిల్లీ రాజకీయవర్గాలు గాంధిజీ ఆరోగ్యంగురించిన ప్రతిచిన్నవివరాన్నీ, రాజకీయరంగంలో కలుగుతూవున్న ప్రతిమార్పును అత్యంతశ్రద్ధతో పరిశీలించుచున్నారు.

# వల్సామత్తాయి శవం దొరికింది

న్యూయార్కు, మే 17:

కనిపించని మనుష్యుల్ని చేరకట్టి ఏర్పడిన పోలీసు సంస్థలోని ఒక ఉద్యోగి యిలా చెప్పాడు. ఈ హడ్సన్ నదివద్ద, కనిపించిన స్త్రీ శవం వల్సా మత్తాయిదేయని నాకు నమ్మకం కలిగింది. ఎందుచేత అంటే ఆ శరీరంపైన కన్పించినచేతి గడియారం నంబరు, దుస్తులు, మొహంమీద పుట్టుమచ్చ యివన్నీ ఆమెవని ఖాయపరుస్తున్నాయి.

ఆమెశవం కన్పించినచోటు ఆమె చదువుకొనే విశ్వవిద్యాలయానికి ఆరు ఏడు మైళ్లలోఉంది. ఈ హడ్సన్ నది చాలా వడిగా ప్రవహిస్తూ యీ యూనివర్సిటీ పక్కనుంచే వెళ్తుంది. ఆమె ఒంటిమీద గాయాలు గాని దౌర్జన్యపూరిత చర్యల చిహ్నాలుగాని కన్పించలేదు. ఆమె ఉత్తరాలు, ఆమె ఒంటరిగా ఉండటంచూస్తే ఆమెనేదో ప్రేమపాశం బాధిస్తోందని ఆమె స్నేహితులు చాలామంది అన్నారు. ఖతికి ఊటుందనే టటువంటి ఆశతో నుండిన న్యూయార్కులోని ఆమె భారత స్నేహితులదరికీ కూడా ఈ వార్త పిడుగు వార్తలాగా వచ్చింది. పోలీసులు కారణం యిదిమిత్తమని నిర్ణయించలేకున్నారు.

# భారత రాజకీయఖైదీలందరు విడుదలకావాలి

## లండన్‌లో పార్లమెంటుసభ్యుల ఆందోళన

(ఒక విలేఖరి)

లండను, మే 17:

ఇండియాలో రాజకీయ నిర్బంధితులనందరినీ విడుదల చేయటానికి బ్రిటిషు ప్రభుత్వం ఇండియా ప్రభుత్వం అంగీకరించేటట్లు చేసేటందుకై ఒక పెద్ద ప్రయత్నం జరుగుతున్నది. అనేకమంది పార్లమెంటు సభ్యులచేత సంతకాలు చేయించి ఎమెరీకి ఒక మహజర్ పంపించవలెనని సంకల్పం. ఎమెరీ ఇండియా గవర్నమెంటుతో సమాధాన పూర్వకంగా మాట్లాడి, వేవెల్‌తోచెప్పి రాజకీయఖైదీల నందరినీ విడుదల చేసేటట్లు చూడవలెనని మహజర్ సారాంశం.

ఈ సమయంలో అట్టి విడుదల జరిగితే, ఆజాద్, నెహ్రూ తదితర నాయకులు గాంధిజీతో కలిసి జాతీయ ప్రభుత్వం సంగతి సంప్రదించడానికి అవకాశం కలుగుతుందని, ఈ ఉద్యమకర్తల అభిప్రాయం. ఇంతవరకు 20 మంది పార్లమెంటు సభ్యులు మహజరుపై సంతకం చేశారు.

ఇదిట్లా వుండగా, గాంధీ విరుద్ధ ప్రచారకులు కొందరు, భారతసమస్యా పరిష్కారానికి అడ్డుతగిలేది ముఖ్యంగా గాంధిజీయేనని ప్రచారం సాగిస్తున్నారు. ఈ వేళ ఉదయం పత్రికలలో గల 'గాంధిజీ ముస్లిములతో సంప్రదింపులకు ఇప్పుడు సిద్ధమైనాడు' అనే వార్తను పురస్కరించుకుని, 'అంటే, ఇంతకు మునుపు ముస్లిములతో సంప్రదింపులకు ఆయన సిద్ధం కాలేదన్నమాట' అని అర్థం తీసి వారు ప్రచారం చేస్తున్నారు.

బ్యాంక్ ఆఫ్ జయ్‌పూర్, లిమిటెడ్.

(జయ్‌పూర్ స్టేట్‌లో ఇదివరకే రిజిస్టరుకాబడినది: మెంబరుల బాధ్యత పరిమితి రిజిస్టర్డ్ అయినది.)

జయ్‌పూర్ మహారాజావారి ఆదరణ, ప్రోత్సాహముక్రింద నడుపబడుచున్నది

మద్రాసు ఆర్మీనియన్ వీధిలో

19—5—44 శుక్రవారమునాడు తెరవబడును.

అనుమతిపొందిన మూలధనము రు. 2 కోట్లు

చందా వేసిన మూలధనము రు. 1 కోటి

చెల్లించిన మూలధనము రు 50,00,000 లు

హెడ్ ఆఫీసు: జయ్ పూర్.

చేర్మన్:

సర్ పదంపట్ సింఘానియ, కేటీ., ఎం. ఎల్. ఏ.

బ్రాంచీలు: పోర్టు, కాల్బాదేవీరోడ్, మాండ్వి, బొంబాయి, జోధ్‌పూర్: కిషన్‌గర్ (రాజ) పటేపూర్, జున్‌జూను, నవల్‌గర్, సికార్, (మేరావరు: జయ్‌పూర్ స్టేట్) గంగాపూర్ సిటీ, హిండౌన్ (జయ్‌పూర్ స్టేట్).

ఎస్. ఎల్. కొఠారి, మేనేజరు. ఎ. ఆర్. నరూర్, ఏజంటు, మద్రాసు.

L.G. ఎల్.జి. ఇంగువ

ప్రకటన

మా కొనుగోలుదారులకు ఇందుమూలమున మనవిచేయునదేమనగా, మేము అమ్మకానివిధముగా, ముడిపదార్థములు, ప్యాకింగుసరులు క్రమేణా పెరిగిపోవుచుండుటవల్ల, మా మేలురకము ఎల్. జి. ఇంగువను వెనుకటి ధరలకు యివ్వలేకపోవుచున్నాము. ఆ కారణమునుబట్టి 18-5-44 నుండి ధరలు దిగువ తెలిపినరీతిగా ఫిక్సుచేసి పెంచవలసివచ్చినది.

| | | | |
|---|---|---|---|
| 1 పౌ॥ | రు. 2-10-0 | 1 సేరు | రు. 1-12-0 |
| ½ " | 1-5-0 | ½ " | 0-14-0 |
| ¼ " | 0-11-0 | ¼ " | 0-7-0 |
| | | ఒక పలం | 0-3-6 |

రకములలో మార్పులేక మామూలు నాణ్యతనే మేము నిలిపియున్నందువలన యీ కొద్దిపాటి ధరల హెచ్చింపును మా కొనుగోలుదారులు సహృదయులై అంగీకరించెదరని విశ్వసించుచున్నాము.

లాల్‌జీ గోధు అండ్ కంపెనీ,

సౌకార్‌పేట, మద్రాసు.

బ్రాంచి ఆఫీసు: బొంబాయి. బ్రాంచి: పంథకోణము.

## వేలము నోటీసు

శ్రీ ద్వారకా తిరుమల దేవస్థానం-
ద్వారకా తిరుమల

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు తాలూకా ద్వారకా తిరుమలగ్రామంలో శ్రీ వేంకటాచల స్వామివారికి యాత్రికుల వలన సమర్పించబడే కొప్పు కత్తిరింపులున్నూ, దేవస్థానం తాలూకు, శుద్ధజీనుసు, తంగేడు, వగైరాలున్నూ, 1354 ఫసలీ ఆఖరువరకు అనగా (1-7-44 to 30-6-45 తేది ఆఖరువరకు) తగరపు చేసుకునే నిమిత్తం ది 18-6-44 సం॥ తేదీన దేవస్థానం ఆఫీసువద్ద పబ్లికుగా వేలంపాట జరగించబడును. పాటదార్లు దేవస్థానం నిబంధనలకు లోబడి పాట పాడుకొనవచ్చునని యిందు మూలముగా తెలియచేయడమైనది.

కొప్పు కత్తిరింపులపాటకు ధరావతు రు 250-0-0 లున్నూ మిగతా అయిటములకు అయిటం 1 కి రు 10-0-0 చొ॥ ధరావతు ముందుగా నెల్లించి పాట పాడవలెను.

## ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ధనియాల సప్లయి

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గ్రెయిన్ సాపులకు 1944 మే మొదలు ఆగస్టువరకు ధనియాలు సప్లయి చేయుటకు దిగువ సంతకము చేసినవారిచే నీలువేసిన టెండర్లు కోరబడు చున్నవి.

2. కావలసిన మొత్తము ధనియాలు సుమారు 3,000 యింపీరియల్ మణుగులు సదరు మొత్తముపైన తెలిపిన నాలుగు మాసములలో మాసము 1 కి 750 యింపీరియల్ మణుగులు వంతున సమానముగా సప్లయి చేయవలెను.

3. సప్లయి చేయబడు ధనియాలు దిగువ తెలిపిన విధముగా నుండవలెను.

(a) అవి యీ సంవత్సరము పంటవి కావలెను. మంచి వాసనకలిగి వుండవలెను. వాటిలో పుల్లలు, కలితీలు, రాళ్లు వగైరాలు వుండగూడదు. ధనియాలుకంటె యితరసరుకు తూకములో 1/2% కంటె యెక్కువ వుండగూడదు.

(b) అవి బాగా యెండబెట్టవలెను. వాటిని తరువాత మట్టమధ్యాహ్నపు టెండలో 4 గంటలు యెండబెట్టి నపుడు తూకములో యేమాత్రం తగ్గకూడదు

(c) పుచ్చిపోయినవిగాని చెడిపోయినవిగాని వుండగూడదు. అట్టి నాశిధాన్యము తూకములో 1/2% కంటె యెక్కువ వుండగూడదు.

(d) మెత్తగాను, ముక్కిగాను, బూజుపట్టినవిగాను వుండగూడదు.

(e) నిండు నిండుగా వుండవలెను. క్రొత్త దనము కలిగిన రంగులో వుండవలెను. పగిలినగింజలు తూకములో 2% కంటె ఎక్కువ వుండగూడదు.

(f) ఒక మద్రాసుపడికి తూకము 1 పౌ॥ 6 ఔ॥ లు.

4. రైల్వే స్టాకు డిపో (రాయపురం, చెజర్లా లేక బల్లారి) సమీపమున ఎఫ్. ఓ. ఆర్. గా డెలివరీ కాంట్రాక్టు నికరం యింపీరియల్ మణుగుకు, అమ్మకముపన్ను, గోనెల ఖరీదుచేర్చి, నాలుగు సెలలకున్ను, ఒకేరేటు తెలియపరచవలెను.

5. సప్లయిచేయబడు ధనియాల మచ్చు 1 పౌ॥ నకు తక్కువకాకుండ, టెండరు ముగింపు తేదీకి ముందుగా దిగువ సంతకము చేసినవారికి చేరునట్లు పంపుకొనవలెను. 1944 మే 26 వ తేదీన టెండరు ముగింపబడును.

6 మద్రాసు, పాల్కాట్లు, ఎం అండ్ ఎస్. ఎం. రైల్వే పే మాస్టర్ అండ్ క్యాషియర్ వద్ద ధరావతు మొత్తము రు 250/లు చెల్లించి సదరు చలానా రసీదును టెండరుతో జతపరిచి పంపవలెను. ఆ ధరావతు సొమ్ము తిరిగి వాపసు చేయబడును.

7. మే 25 వ తేదీన టెండర్లు తెరవబడును. గెలుపొందిన టెండరుదారు, కంట్రాక్టును సక్రమముగా సరఫరాచేయుటకు గాను రు 1000/-లు సెక్యూరిటీ డిపాజిటు కట్టవలెను. దీనికి వడ్డీలేదు.

8. తక్కువ టెండరుగాని మరియే టెండరునుగాని అంగీకరింపవలసిన బాధ్యత దిగువ సంతకము చేసిన వారికి లేదు.

9. అవసరమైనచో కంట్రాక్టులో కొంత భాగము యిచ్చుటకు రైల్వేవారికి అధికారము కలదు.

Park Town, Madras. 15—5—44. } Food Controller, M. & S. M. Railway.

నమ్మకమైన, గుణవంతములైన, సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకు స్థలము:

శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,

హెడ్డాఫీసు: ఏలూరు.

కేటలాగు, సలహా ఉచితము.


## గంటల పంచాంగం

తారణ సం॥ వైశాఖ బ॥ ద్వాదశి
1944 సం॥ మే 19 శుక్రవారం
బ॥ ద్వా సా 5 39 కే సా 6-58 వర్జ్యం ఉ 7-37 ము 9.7 కు.
బ॥ త్రయోదశి మే 20 శనివారం
బ॥ త్రయో ప 3 38 బ్రహ్మ సా 5 40 వర్జ్యం ప 1-52 మొ.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ వైశాఖ బ॥ ద్వాదశి శుక్రవారము

## హాలిఫాక్సు ప్రభువు ఉపన్యాసం

గాంధిజీ విడుదల పూర్తిగ, అనారోగ్యకారణముల పురస్కరించుకొనే జరుపబడిన దని ప్రభుత్వమువారు తమ ప్రకటనయందు నొక్కి చెప్పినప్పటికీ కూడ, వైద్యులనేకులు ప్రభుత్వ విధానములో, ఏదో అనిర్వచనీయమైన పరివర్తనము కలిగిన దని ఊహించి సంతసము ప్రకటించుచు వచ్చిరి. అలాంటి ప్రకటనలవల్ల బ్రిటిషు ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగము కలుగు ననుభానముతో కాబోలు అమెరికాలోని బ్రిటిషు రాయబారి హాలిఫాక్సు ప్రభువు "అనారోగ్య కారణాలవల్ల జరిగిన గాంధీజీ విడుదల, భారత భవిష్యద్గతిని మార్పుచేయదు" అని హెచ్చరిక చేసిరి. హాలిఫాక్సు ప్రభువు ఈ విధమైన నిష్కపట ప్రకటన చేసినందుకు భారత ప్రజలు వారిని అభినందించెదరే గాని నిరసింపరు.

గాంధిజీ విడుదలయినంత మాత్రమున ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభన కరగిపోగలదని, భారత ప్రజలు గాని, గాంధిజీ గాని తలచుచుండిరని, హాలిఫాక్సు ప్రభువుభ్రమపడి, ఈ హెచ్చరిక చేసియుండవచ్చును. గాంధిజీ విడుదల భారత ప్రజానీకములో ఒక విధమైన ఉత్సాహరేఖలను, ప్రసరించియుండవచ్చును. ఆయన ఆరోగ్యస్థితి విషమావస్థలో నున్న దను వార్త దేశమును విషాదచ్ఛాయలతో కప్పివేసినది. ప్రజలు తమ గుండెలను, గుప్పిట్లో పట్టుకొని కూర్చొనిరి. ఆయన విడుదల అవుటవల్ల, ఆయన ఆరోగ్యము సత్వరాభివృద్ధి చెందు నను అపేక్షతో నచ్చిన ఆనందమును, అనేకులు అనేక విధములుగా ప్రకటించియుండవచ్చును. అంతేకాదు, భారత రాజకీయసమస్య, ఒక విధమైన పరిష్కారము పొందటానికి, అది ఆయన జీవితముతో పెనవేసికొనియున్న దని, అశేష భారత ప్రజాభిప్రాయం.

అందువల్ల ఆయన విడుదల భారతసమస్య పరిష్కారానికి దారితీయు నని ప్రజలు, కొందరు నాయకులు సహజమైన ఆశను ప్రకటించి యుండవచ్చును. అలా ప్రకటించడములో వారు, రాజకీయ లాక్ష్యపదప్రయోగములను చేసి యుండక పోవచ్చును. కాని అంతమాత్రముచేత వారందరూ, ఒక్కసారిగా బ్రిటిషు వారికి హృదయపరివర్తన మేర్పడిన దని, మరునాటి సాయంత్రానికల్లా భారతసమస్య పరిష్కరింపబడబోతున్న దని అనుకొనలేదు.

అనారోగ్యకారణాలవల్ల జరిగిన గాంధిజీ విడుదల భారత సమస్యా పరిష్కారానికి ప్రయోజనకారి కాదని హాలిఫాక్సు ప్రభువు చెప్పవచ్చును. కాని గాంధిజీ చెరసాలలో నున్నంతవరకు ఏ విధమైన పరిష్కారం రాజాలదనే ఆయన విడుదలవల్ల కలిగిన ఆశకు, ఆనందానికి కారణము. ఈ సంగతి, హాలిఫాక్సు ప్రభువుకూ తెలుసు. కాని ఆయన దానిని బహిరంగంగా అంగీకరింపజాలడు. "నేను గాంధిజీని ఎన్నోసార్లు కలిసికొన్నాను. స్వాతంత్ర్య మార్గములోని ఆటంకాలను తొలగించే నిమిత్తము, ఇతరపక్ష నాయకులతో సమాధానమార్గాన్ని దేనినీకూడా ఆయన సూచించలేదు" అని హాలిఫాక్సు ప్రభువు గాంధిజీని తేలికచేయ ప్రయత్నించవచ్చును. పరిష్కారము కుదురకపోవడానికి భారతీయులదే లోపం, స్వాతంత్ర్యము ఇవ్వటానికి మేము సన్నద్ధులమైయున్నామని హాలిఫాక్సు తెలియజెప్పివాడు. ఇది అనాదిగా బ్రిటిషు రాజరికము వారు పాడుచున్న పాతపాటయే కాబట్టి దీని నెవరు లెక్కచేయరు. అయితే క్రిప్సు సూచనలవల్ల ఏర్పడే రాష్ట్ర ప్రభుత్వములు అమెరికా రాష్ట్రప్రభుత్వముల మోస్తరువని చెప్ప సాహసించడం అమెరికా ప్రజల రాజకీయ ప్రాజ్ఞతను చిన్నబుచ్చటం తప్ప మరేమీ కాదు. వెనుకతమ రాయబారభగ్నానంతరము సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు అమెరికను ప్రజలకు ఉపన్యాసమిచ్చుచూ అమెరికను ప్రెసిడెంటు, ఆయన కార్యవర్గము ఉండునట్లుగా రాజప్రతినిధి, ఆయన కార్యవర్గము ఏర్పాటవునట్లు తన సూచనల విధానమైనట్లు తెలిపిరి. కాని అప్పుడు గాని ఇపుడు గాని, ఇలాంటి ప్రచారమువల్ల అమెరికా ప్రజలు మోసపోరు. అసలు రాజప్రతినిధి పదవిని ఆక్రమించే అతను భారతీయుడు కాడని, అమెరికను అధ్యక్షునివలె అతను ప్రజలచేత ఎన్నుకొనబడినవాడు కాదనీ వారికి తెలియదా? భారత దేశము సమాన హోదా గల మిత్రరాజ్యముగా గుర్తింపబడి యుద్ధనిర్వహణములో మిత్రరాజ్యముగా ఎంచబడవలెనని, 1942 లోనూ, ఇపుడుకూడ భారతనాయకులు కోరుచున్నారు. దానిని అంగీకరింపనంతకాలము భారతసమస్య పరిష్కరింపబడజాలదు. బహుశః గాంధిజీ విడుదల గురించి హాలిఫాక్సు ప్రభువుచెప్పిన దానిభావము అలాంటిది జరుగదనేమో?

## ఢక్కాలో తిరిగి అల్లరులు

రగురు చనిపోయారు
పలువురికి గాయాలు

ఢక్కా, మే 17:

పరిస్థితి చండుకోజులుగా ప్రశాంతంగా నుండియు తిరిగి యీవారం ఉదయం అల్లరులు ప్రారంభమైనవి. నగరమున పలుస్థలములలో అక్కడక్కడ కొట్లాటలు జరిగినవి.

సాయంత్రానికి దాదాపు 24 మంది గాయాలతో ఆసుపత్రులలో చేర్చబడిరి. వారిలో 6 గురు చనిపోయారు. ముదటి సంఘర్షణ నవాబ్‌పూరు వంతెనవద్ద ఉదయం 10 గంటలకు జరిగెను. సోడా బుడ్లు రాళ్లు రువ్వబడెను. బండిలో వస్తుండిన ఒక వ్యక్తిని తుంటరులు బయటికిలాగి కత్తితో పొడిచారు. అనేకులకు యీ సంఘర్షణలో గాయాలు కలిగెను. తరువాత కూడా అక్కడక్కడ జరిగిన అల్లరుల ఫలితంగా మొత్తంమీద 24 గురు గాయపడ్డారు. పోలీసులు గస్తీ తిరుగుచున్నారు. చాలావరకు అంగళ్లన్నీ మూయబడెను. అల్లరులు జరిగినస్థలములలో సమష్టి జరిమానాలు విధింపబడునని అధికారులు ప్రకటించారు. అ. ప్రె.

# సామ్రాజ్య ప్రధానుల సమావేశ సమాప్తం

## అంతిమవిజయంపట్ల దృఢవిశ్వాసం: ఐదుగురు ప్రధానుల సంయుక్తప్రకటన

లండన్, మే 17:

సామ్రాజ్య ప్రధానుల సమావేశం సమాప్తమైంది. బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలాండు, దక్షిణాఫ్రికా ప్రధానులు ఐదుగురూ ఈ సమావేశాంతాన ఒక ప్రత్యేక ప్రకటనను చేశారు ఇందులో వున్న ముఖ్యాంశాలు ఇవి. "బ్రిటిషు సామ్రాజ్య ప్రధానులమైన మేము ఐదుగురము యుద్ధం ప్రారంభమైన తర్వాత సమావేశం కావడం ఇదే మొదటిసారి. సామ్రాజ్యంలోని వివిధ భాగాలకు వర్తించే సమస్యలను గురించీ, భావికార్యక్రమాలను గురించీ చర్చించడానికి ఈ సమావేశం జరిగింది. బ్రిటిషు యుద్ధమంత్రివర్గంలో సభ్యులుగా వున్న భారతదేశ ప్రతినిధులు, దక్షిణ రొడీషియా ప్రధాని కూడా మాతో పాటు ఈ చర్చలలో పాల్గొన్నారు. శత్రు ఘాతుకత్వంపై జరుగుతున్న ఈ దీర్ఘ భీకరసమరంలో అతిప్రమాదపరిస్థితులనుంచి మనం బయటపడినందుకు భగవంతుడిపట్ల కృతజ్ఞులమై వుండాలి. మున్ముందు భయంకర యుద్ధాలు జరుగనున్నమాట నిజం. అయినప్పటికీ, భూమ్యాకాశ సముద్ర మార్గాలలో శత్రువుకు ఇప్పటివరకు కలిగించిన పరాజయాల కారణంగా, భావియుద్ధాలలో విజయం తప్పక మనదేనని చెప్పడానికి వీలవుతున్నది. వివిధ యుద్ధరంగాలలో మన స్వాతంత్ర్యం కోసం ప్రాణాలుసైతం లెగించి పోరాడుతున్న సైనికదళాలకు, వైర్యస్థయిర్యాలతో యుద్ధకృషికి దోహదంచేస్తున్న ప్రజలకూ మన కృతజ్ఞతను తెలుపుతున్నాము. అమెరికను, సోవియటు సేనల సాహస యుద్ధకర్యలను అభినందిస్తున్నాము మాతో చేరియుద్ధంలో అద్భుతమైన పట్టుదలను ప్రదర్శిస్తున్న మిగతా రాజ్యాలను ప్రశంసిస్తున్నాము. ప్రపంచ దురాక్రమణపరుల దుశ్చర్యకు ప్రప్రథమంగా గురియై చైనాసాగిస్తున్న దీర్ఘ యుద్ధాన్ని గమనిస్తున్నాము. శత్రు ఆక్రమణ కింద వున్న దేశాల ప్రజలు శత్రువుకు లొంగకుండా సాగిస్తున్న అజేయప్రతిఘటన మాకు సంతోషాతిశయాన్ని కలిగిస్తున్నది. ఆక్రమిత రాజ్యాల ప్రజలకు దాస్య విముక్తి చేకూరేవరకూ మన సంకల్ప బలం సడలదు. బ్రిటిషు సామ్రాజ్య భాగాలు, కామన్వెల్త్ రాజ్యాలు జర్మనీ, జపానులపై జరుగుతున్న యుద్ధంలో ఏ పాత్రను నిర్వహించాలో పరిశీలించాము, ఈ పరిశీలనలో ఏకాభిప్రాయం కుదిరింది. క్రూరులు, పశుప్రాయులు ఐన మన శత్రువులు పరాధీనతమయ్యేవరకు యుద్ధం సాగించాలనే వజ్ర సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తున్నాము. లక్ష్య సాధనకు ఎంత త్యాగం చేయవలసి వచ్చినప్పటికీ వెనుకాడబోమంటూ వుంటాము. మా విదేశాంగ విధానాలకు సంబంధించిన సూత్రాలను గురించీ, ప్రస్తుత సమస్యలలో వాటిని వర్తింప జేయడాన్ని గురించీ కూడా మేము పరిశీలించుకున్నాము. ఈ పరిశీలనలో సంపూర్ణ ఏకాభిప్రాయం కుదిరింది. యుద్ధ నిర్వహణ విషయంలోను, యుద్ధానంతం శాంతిరక్షణ విషయంలోనూ మన మిత్రరాజ్యాలతో జరుగవలసిన సహకార పద్ధతులు పైతం ఈ సమావేశంలో అంగీకరించబడినవి ఈ యుద్ధంలో మనకు చేకూరే విజయం సమస్త ప్రపంచ స్వాతంత్ర్యానికీ ఆశాజ్యోతి కాగలదని విశ్వసిస్తున్నాము. యుద్ధం సమాప్తి కాగానే శత్రు ఆక్రమణనుంచి విముక్తి పొందే దేశాల ప్రజలు తమ ఇష్టంవచ్చిన పద్ధతులపై ప్రజాస్వామ్య ప్రభుత్వాలను యథేచ్ఛగా ఏర్పాటు చేసుకోవచ్చు. వివిధ దేశాల మధ్య పరస్పర గౌరవం నిజాయితీ ప్రకటన ఇవే మా ప్రధానవాంఛలు. ప్రపంచంలో నిరంకుశత్వం, దురాక్రమణ ఈ రెంటినీ తొలగించడానికీ, ఈ రెండూ తలయెత్తితే దెబ్బతీసి అణచివేయడానికీ శాంతిప్రియులైన వారితో సహకారం చూపేవిషయంలో స్థిరంగా సంకల్పించుకుని వున్నాము.

మిత్రరాజ్య ఆశయసిద్ధికి ఎంతటి త్యాగాలైనా చేయడానికి బ్రిటిషు అధినివేశ రాజ్యాలు, సామ్రాజ్యభాగాలు సంసిద్ధపడి వున్నవి. ఇతరులకు కాదని ప్రత్యేక ప్రయోజనాలను వేదినీ మేము కోరడం లేదు. వివిధ రాజ్యాల పురోభివృద్ధి, క్షేమమే మా ఆశయం.

### అంతర్జాతీయ సంస్థ

ప్రపంచశాంతిని, క్షేమాన్ని రక్షించడానికి, వివిధ రాజ్యాల మధ్య దురాక్రమణను, అన్యాయాన్ని అరికట్టడానికి అవసర అధికారాలతో అంతర్జాతీయ సంస్థను ప్రస్తుత యుద్ధానంతరం స్థాపించవలసి వుంటుంది. ప్రపంచాన్ని యుద్ధజ్వాలలు దహించివేస్తున్న ఈసమయంలో మేము ఇక్కడ సమావేశమైనాము. ఐకమత్యాన్ని ప్రదర్శించ గలిగాము. విజయసాధనానంతరం శాంతిస్థాపన జరిగినతర్వాతకూడా, ఇదే ఐకమత్యం, ఇదే స్వాతంత్ర్య సంఘీభావం మానవకోటికి విశేష సేవచేయడానికి మనలను ప్రోత్సహిస్తుందని ఆశిస్తున్నాము."

ప్రధాని చర్చిల్, మెకెంజీ కింగ్ (కెనడా), జాన్ కర్టిన్ (ఆస్ట్రేలియా) పీటర్ ఫ్రేజర్ (న్యూజీలాండు) మార్షల్ స్మట్స్ (దక్షిణాఫ్రికా) వీరు ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

### భారత ప్రతినిధులు

సామ్రాజ్యప్రధానుల సమావేశంలో జరిగిన భారతదేశసంబంధమైన చర్చలలో కాశ్మీర్ మహారాజాగారు, సర్ ఫిరోజ్ ఖాన్ నూన్ గారు చాలాసార్లు పాల్గొన్నారని తెలుస్తున్నది. భారతదేశానికీ దక్షిణాఫ్రికాకు మధ్య ఏర్పడిన జాతివిభేద పరిస్థితులపై చర్చజరగనే లేదు.

### వచ్చేవారంలో చర్చిలు ప్రసంగం

లండను, మే 17:

వచ్చేవారంలో అంతర్జాతీయ వ్యవహారాలను గురించి కామన్సులో చర్చ జరిగినప్పుడు, అధినివేశ ప్రధానుల సమావేశం సాధించిన విషయాలను గురించి ప్రధాని చర్చిల్ బహుశా ఉపన్యసించవచ్చునని నేడు ఈయన మంత్రి కామన్సులో ప్రకటించాడు.

## దండయాత్రకు సన్నాహాలు

ద. ఇంగ్లాండువద్ద సైనికనావిక కేంద్రీకరణము

లండను, మే 17:

నేటిదినం రాత్రి జీన్ హెరాల్డు పారిగారు పారిస్ రేడియోలో మాట్లాడుచు ఇట్లు చెప్పిరి:—

ఐరోపా ఖండంపై దండయాత్ర ప్రారంభించుటకు దక్షిణ ఇంగ్లాండులోని రేవులవద్ద 50 డివిజనుల సేనలను గాలి గుమ్మటములద్వారా దించుటకు 80 వేల మంది సైనికులను జెనరలు ఈసెనుహోవరుగారు జతపరచియున్నారని తటస్థరాజ్యాల నుంచి వచ్చిన వార్తలవల్ల తెలియుచున్నది. అంతేకాక దక్షిణ ఇంగ్లాండు రేవులలో అందు ముఖ్యముగ బ్రిట్టలు ప్రాంతాన అసంఖ్యాకములైన వర్తకనావలు, చేపలను పట్టునావలు, డిస్ట్రాయర్లు తదితర నావలు కేంద్రీకరింపబడినవి. మిత్రరాజ్యాలయుద్ధనావ లెచ్చట యుంచబడినవో తెలియకున్నది. ఐరోపాఖండంపై మిత్రరాజ్యాల దండయాత్ర ఏ తేదిన ప్రారంభమగునో నిర్ధారణగ చెప్పుటకు వీలులేదు గాని ఈ దండయాత్రను ఎదుర్కొనుటకై సిద్ధపరుపబడిన జర్మను సేనలు తమ విధ్యుక్తమును నిర్వర్తింప ఎదురుచూచుచున్నవి. ఏక్షణమున దండయాత్ర ప్రారంభమైనను అన్ని విధముల మిత్రసేనల నెదుర్కొని పోరాడ హిట్లరుసేనలు సిద్ధనుగానున్నవి. కావున నాజీసేనలు ఏమరుపాటున నున్నసమయములో ఐరోపాఖండంపై దిగి లోగడి చొచ్చుకొని పోవుటకు ఈసెనుహోవరుగారికి అవకాశమేలేదు. ఈలోపుగ ఇటలీ యుద్ధ తీవ్రరూపం దాల్చుచు కడచిన మహాసంగ్రామంలోని పెద్ద యుద్ధాల పోలికను సాగుచున్నవి.

## మార్షల్ పెటేను

రన్సుటుడెట్ సంప్రదింపులు

లండన్, మే 17:

మిత్రసేనల ఐరోపా దండయాత్రను ప్రతిఘటించుటకై ప్రధానసేనానిగ నియమింపబడిన మార్షలువాన్ రన్సుటుడెట్ గార్ను నేటిదినం మార్షలు పెటేనుగారిని సందర్శించి సంభాషణలు జరిపిరని విషిరేడియో బహువార్త ప్రకటించినది.

సముద్రప్రాంతమునందలి సంరక్షణలను తనిఖీచేసినపిమ్మట ఏ క్షణమునందైనను ఐరోపాఖండంపై మిత్రసేనల దండయాత్ర ప్రారంభము కావచ్చునని మార్షలు రన్సుటుడెట్ గారు అభిప్రాయం తెలిపినట్లు జర్మని రేడియోద్వారా బహువార్త ప్రకటింపబడినది.

## శ్రద్ధానంద హరిజన హాస్టలు

తెనాలి, మే 14:

తెనాలి అంగలకుదురురోడ్డులో స్థాపింపబడిన శ్రీ శ్రద్ధానంద హరిజన హాస్టలులో చేరదలచిన హరిజన బాలబాలికలు జూన్ 1 వ తేదీ లోగా హాస్టల్ మేనేజరుగారగు శ్రీమతి కొల్లా తాయారమ్మగారికి దరఖాస్తులు పెట్టుకోవలసినదిగా శ్రీమతి తాయారమ్మగారు తెలియజేయుచున్నారు.

# చెన్నపట్టణంలో పాకిస్థాన్ రాయబారి సమ్మె

3000 మంది పనివారు

మదరాసు, మే 18:

మదరాసు కార్పొరేషను పాకిస్థాన్ రాయబారి సమీపాన మూడు వేల మంది తమకు కనీసం రూ 30 జీతము ఉండాలనీ పౌరుధరల అలవెన్సు రూ 20 యివ్వాలనీ కోరుతూ నిన్న ఉదయము సమ్మె ప్రారంభించారు.

ప్రస్తుతం పాకిస్థాన్ రాయబారి రూ 20, డ్రైవర్లు రూ 21 జీతము 9 రూపాయల అలవెన్సు బడయుచున్నారు. సమ్మె యింకా సాగుచున్నది. కొందరు ఏ. ఆర్. పి. బంట్రోతుల సహాయంతో అక్కడక్కడ పీధుల ఊడ్చేపని జరిగింది. లారీ డ్రైవర్లు మాత్రం పనిమానలేదు.

### యూనియన్ కార్యదర్శి ప్రకటన

మద్రాసు కార్పొరేషను యూనైటెడ్ లేబరు యూనియను ప్రధానకార్యదర్శి శ్రీ తట్టా వెంకటరాఘవాచారిగారిట్లు వ్రాయుచున్నారు: కార్పొరేషను కుప్పవారి సమ్మెగూర్చి కార్పొరేషనుకు మిమనరుగారు ఇటీవల గావించిన ప్రకటనలో పనివారు తెలిపిన కోర్కెలను నెరవేర్చుటకు కొన్ని లక్షల రూపాయలు కావలసి యుండుననియు అందుచే ఇది అసాధ్యమను కార్యమనియు తెలిపిరి కుప్పవారికి ఆర్థిక సౌకర్యములను కలుగజేయు విషయమట్లుంచినను వారు అనుభవించుచున్న ఇతర విధములగు ఇబ్బందులను కమీషనరుగారు సులభముగ తొలగించగలరని సూచించుచున్నాను. ప్రథమమున డిపార్టుమెంటు ఉద్యోగులవల్ల పనివారికి కలుగుచున్న కష్టములను తొలగించుటకు అత్యధికమగు ధనవ్యయము కలుగజేయని చిన్న సౌకర్యములను వీరికి కలుగజేయ కమీషనరుగారు పూనుకొనవలెనని కోరుచున్నాను. పనివారిలో ముఖ్యులైన కొందరిని డిపార్టుమెంటు ఉద్యోగులను ఆ సమస్యవిషయమై సలహా చెప్పగల అనధికారులను కమీషనరుగారు సమావేశపరచి అన్ని విషయములను విచారించిన వారికి పనివారి దుర్భరస్థితి గోచరం కాగలదు. లోగడ కార్పొరేషను పనివారల సంఘమునకు అధ్యక్షులుగను, కార్పొరేషను కౌన్సిలరుగను యుండి ఉభయపక్షములకు గౌరవపాత్రులైన శ్రీ బచ్చు జగన్నాథదాసుగారి సహాయము పొంది ఈ చిక్కు సమస్యను కమీషనరుగారు పరిష్కరింపవలెనని సూచించుచున్నాను.

## 'సాహిత్యం: శ్రీకృష్ణదేవరాయలు'

చెన్నపురిఆంధ్రకళామండలిసభలో హరినర్వోత్తమరావుగారి ఉపన్యాసం

ఆంధ్రకళామండలి యాజమాన్యమున నిన్నసాయంకాలం ఆంధ్రమహాసభ కార్యదర్శి శ్రీ గాడిచర్ల హరినర్వోత్తమరావుగారు "సాహిత్యచక్రవర్తి శ్రీకృష్ణదేవరాయ"లను విషయమునగూర్చి పరమానంద హాల్‌లో ఉపన్యసించిరి.

"తెలుగుకు గొప్ప గౌరవమును కలుగచేసినవాడు శ్రీకృష్ణదేవరాయలే మొట్టమొదటివాడు. "దేశభాషలందు తెలుగు లెస్స" యనది అతని కాలమునదే. అతని కాలములోని తెలుగు శిల్పకళా నైపుణ్యము తెలుపుటకు నేటి హంపియందలి రాతి చెక్కడములే సాక్షి. శ్రీకృష్ణదేవరాయలు కవులను పోషించి తాను కవియైన రాజు" అని రాయలవారిని కీర్తించి, ఉపన్యాసకులిట్లనిరి.

కొందరు ఆముక్త మాల్యద అల్లసాని పెద్దన వ్రాసినదనియు, కాని అల్లసాని వారి కావ్యము, ఆముక్త మాల్యద యీ రెండు చదివిన వారికి ఆముక్త మాల్యద అల్లసానివారి రచన గాదని తెలియగలదు. రాయలు తన గ్రంథమునందు స్వతంత్రుడై గొప్పవర్ణనలు, నీతులు మొదలునవి వ్రాసెను. తెలుగువారియందు తనకుగల యిష్టమును మూలదాసరికథయందు తెల్పియున్నాడు. రాయలు స్వతంత్రుడు, రసికుడు, వీరుడు సాహిత్య సమరములం దారితేరిన నిట్టివి.

ఉపన్యాసానంతరం శ్రీ వెమ్మరాజు కృష్ణరావుగారు హాస్యరస ప్రధానమైన ఏకపాత్రాభినయం చేసిరి.

మునిసిపల్ కార్యదర్శిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

## మదరాసు విశ్వవిద్యాలయ పరీక్షాఫలితాలు

ఇటీవల జరిగిన యీ క్రింది పరీక్షలలో దిగువ పేర్కొన్న రిజిస్టరు సంఖ్యలవారు ఉత్తీర్ణులైరి.

బి. ఏ. ఆనర్సు

(ప్రొంటి 7) ఆంగ్ల భాష వాఙ్మయం

1 వ తరగతి: ఎవరూలేరు.

2 వ తరగతి: నెం. 87 38 41 to 44 264 265 279 280.

3 వ తరగతి: నెం. 35 39 40 45 46 48 263 266.

యం. ఏ. చివరి పరీక్ష

1 వ తరగతి: 111 మాత్రము.

2 వ తరగతి: 70 112.

3 వ తరగతి: 13 26 69 72.

## కడో మహమ్మద్‌ఖాన్ 'హిందూ' సుందరిగాడ

ఆర్యసమాజ కార్యదర్శికోర్కె హైద్రాబాద్ మెజిస్ట్రేటు నిరాకరణ

హైద్రాబాద్, మే 16:

కరాచీలో మహమ్మద్ ఖాన్ నుండి వచ్చిన కమలాదేవి భర్త ఆకస్మికంగా అదృశ్యం కావడంతో పరిస్థితిని గురించి అనేక కింవదంతులు ప్రబలినవి.

కమలాదేవి హైద్రాబాదు రాగానే ఆమెను మేజిస్ట్రేటుకోర్టులో హాజరుపరచగా శర్మను తాను క్రమబద్ధంగా వివాహమాడెననీ సర్వదా తోడునీడగా వున్నాననీ ఆమె ప్రకటించింది. మేజిస్ట్రేటు ఆమెను ఆరువార్ల ఆస్పత్రిలో చేర్పించుడు కాస్త అభ్యర్థనపై ఆమెను అక్కడ వుంచమని మేజిస్ట్రేటు ఆజ్ఞపించాడు దరిమిలాను ఆమెను ఆస్పత్రిలో నుంచి పంపించి వేసినట్లు, ఒక మహమ్మదీయునికి ఆమెను సంరక్షణార్థం అప్పగించినట్లు తెలుస్తున్నది.

మూడురోజుల క్రితం శర్మ సోదరుడు పండిత శామ్‌దాస్ కమలాదేవిని రక్షణార్థం తనకు అప్పగించవలెనని పెట్టిన పిటిషన్ను మేజిస్ట్రేటు త్రోసివేశాడు. ఆయన శర్మ సోదరుడని తనకు నమ్మకం లేదని మేజిస్ట్రేటు నబిబక్సుసోను ప్రకటించాడు. అంతేగాక హిందూ-ముస్లిం సంఘమునకు సైమ్యమ్ కాగలు కాగల రీతిని వర్తించరాదన్న ఉద్దేశంతోనూ, ఈ సైమ్యమ్యంవల్ల కమలాదేవికి లేనిపోని బాధ కలగకూడదనే అభిప్రాయంతోనూ, తాను శామ్‌దాస్ పిటిషన్ను త్రోసివేసెనని మేజిస్ట్రేట్ చెప్పెను.

మేజిస్ట్రేట్ ఎదుట కమలాదేవి ఇచ్చిన వాగ్మూలం ప్రకారం కావలెనని ఆర్యసమాజ్ కార్యదర్శి కోరగా, ఆతడికి ఇందులో కల్పించుకోగల తాహతు ఏమీ లేదు గనుక కోర్కెను నిరాకరించడమైనదని మేజిస్ట్రేటు తెలియజేసెను. (సింధ్ అబ్జర్వర్)

## కృష్ణా జిల్లాబోర్డు పునర్నిర్మాణము

చెన్నపురి, మే 18:

మదరాసు గవర్నరుగారు కృష్ణజిల్లా బోర్డును పునర్నిర్మాణంచేస్తూ యీ క్రింది సభ్యులను నామినేటు చేశారు. శ్రీ రాజా యార్లగడ్డ గుమానాథప్రసాద్ బహదూరు గారు (బందరు) సరస్వతీ టాకీస్ యజమాని) శ్రీ భట్టబ్రహ్మ కోటయ్య (పెడన) శ్రీ ప్రసంగి వెంకటనారాయణ (బందరు) శ్రీ దోనెపూడి వెంకటేశ్వరులు (దేవరకోట) శ్రీ యార్లగడ్డ బదరసుబ్బయ్య (మర్రినపల్లిలంక) శ్రీ మండలి రామస్వామి (తలగడదీరి) డా॥ ఆడుసుమిల్లి నారాయణరావు (గుడివాడ) శ్రీ గడ్డమణుగు వెంకటప్పారావు (గుడివాడ) శ్రీ సయ్యపరాజు గ్రాజు (ఘంటసాల పట్నం) రా॥ బి॥ అలపాటి కుటుంబరావు (బెజవాడ) శ్రీ తాపంకి వెంకటదాసు (బెజవాడ) శ్రీ తెన్నేటి పట్టాభిరామయ్య (కోరంకి) శ్రీ కనపర్తి చినబోగయ్య (గుడ్రాయి) శ్రీ చిరుమామిల్ల వెంకట వరప్రసాద్ (నందిగామ తాలూకా) శ్రీ దామెర పాపారావు (గంపలగూడెం) శ్రీ గూడవల్లి లక్ష్మీరాయుడు (బుగవరం) డా॥ చిలకపాటి లక్ష్మీరాయుడు (గన్నవరం) శ్రీ పెనుకొండ వెంకటేశ్వరరావు (నూజివీడు) ఖా॥ బి॥ మహ్మద్ హుమాయూన్ సాహెబు (బందరు) డా॥ షేక్ ఇమాముసాహెబు, (బందరు) సుల్తాన్ మొహిదీన్ సాహెబు (బెజవాడ) రెవరెండు హెచ్. సి. విలియంసు (బందరు) డా॥ జంగం జ్ఞానానందం డేండ్ (కంకిపాడు) రెవరెండు నేతల సుందరం (గుడివాడ) శ్రీ ప్రత్తిపాటి లక్ష్మయ్య (మలకపట్నం) శ్రీ ముదిరి అంజయ్య (ఆవురుపూడి) శ్రీ వద్దిపాల లక్ష్మయ్య (జంగంపాడు

# సంతానంతప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానము లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7 మోతాదులుండును. వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.



# "కానూన్"

(కర్దారు సాంఘిక చిత్రం)

KARADAR PRODUCTIONS

బెంగుళూరు సిటీ
విజయ టాకీస్ లో
3-వ వారము.

విడుదల కానున్న స్థలములు:
వెల్లింగ్టన్ మచిలీపట్నం, దిల్‌షాద్ హైదరాబాద్ (కర్నూలు), సరస్వతీ టాకీస్ బెజవాడ.

మెహతాబ్, ఉల్లాస్, నిర్మల, సాహుమోడక్, జాగీర్దార్ మొదలైన సుప్రసిద్ధ నటీనటులు పాల్గొన్న చిత్రరాజము.

కపూర్ చంద్ రిలీజు.



19-5-44 రాజా డైమండ్ ఇండస్ట్రీవారి

# కామధేనుమార్కు వజ్రములు

TRADE MARK

RANGOON
KAMADHENU MARK
CHEMICAL DIAMONDS

REGISTERED

ప్రస్తుతకాలపు నవీనతనంకు మిక్కిలి పొందికగలిగియున్నవి. మా ట్రేడ్ మార్కు సీల్‌పాకెట్లను గమనించికొనుడు. ప్రతి షరాబువ్యాపారులయొద్దను దొరకును.

Prompt attention to V. P. P. orders.

రాజా డైమండ్ ఇండస్ట్రీ,
పెద్దబజారు, :: తిరుచినాపల్లి.

పార్టనర్లు: ఎం. రామస్వామి చెట్టియార్, ఆర్. పౌరిరాజు, ఆర్. గోవిందరాజులునాయుడు, ఎస్. రామచంద్రన్ పిళ్ళై.



# BENGAL BELTINGS




FAS/32.


# రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

తాడేపల్లిగూడెం, మే 16:— కలిదిండి సుబ్బరాజుగారు తమ నూతన గృహప్రవేశ మహోత్సవ సందర్భమున 2000 మంది బీదలకు అన్నదానము చేసిరి.

గుంటూరు, మే 16:— ఈ జిల్లా మహిళా సంఘ కార్యవర్గం 13, 14 తేదీలలో ఇచట సమావేశమై గాంధిజీని విడుదలచేసినందుకు సంతసించుచు, వారి త్వరలో ఆరోగ్యాన్ని పొందుదురని ఆశించుతూ తీర్మానించారు.

నంద్యాల, మే 17:— కస్తూరిబా స్మారక నిధి కర్నూలు జిల్లాసంఘం కన్వీనరు ఎలంగూరు వీరయ్యశెట్టిగారు, సదరు కమిటీ సమావేశము ఈ 21 వ తేదీన ప్రజాసంఘం కార్యాలయంలో జరుగుతుందని ప్రకటిస్తున్నారు.

నిడుబ్రోలు, మే 16:— రైల్వేస్టేషను వుద్యోగులు ఎ. వెంకటప్పయ్య, డి. రామచంద్రరావుగార్లు ఇక్కడనుంచీ బదిలీ అయి నసందర్భంలో నిన్న నిడుబ్రోలు, పొన్నూరు వర్తకుల సంఘములవారు అల్పాహారవిందు నిచ్చిరి.

కర్నూల్, మే 15:— ఈ జిల్లా రోడ్ ట్రాఫిక్ బోర్డువారు మైలుకు 8 పైసలు వంతున బస్సు ప్రయాణికులనుండి చార్జీ వసూలుచేయవలసిందని నిర్ణయించినప్పటికినీ, బస్సు యజమానులీ నిర్ణయంప్రకారం రేట్లు తగ్గించలేదు. అధికారు లింతవరకూ ఎట్టిచర్యా తీసుకొన్నట్లు కన్పించదు.

చిత్తూరు, మే 16:— రాయలసీమలో మద్యనివారణకై దేశభక్త కొండా వెంకటప్పయ్యగారు బొంబాయిలో వసూలు చేసిన మొత్తంలో 25,000 రూపాయల మూలధనంతో రాయలసీమయందంతట చట్టబద్ధమైన ఉత్పత్తి కేంద్రములను స్థాపించుటకు నిశ్చయింపబడినట్లు తెలియుచున్నది.

నర్సరావుపేట, మే 16:— ఎంపైర్ ఆఫ్ ఇండియా భీమాకంపెనీ అర్గనైజరు యక్కెల కనకయ్యగారూ, త్రివేణి పత్రికా సంపాదకులు శ్రీకోలవెన్ను రామకోటేశ్వరరావుగారు, జైలులనుంచి విడుదలై వచ్చిన సందర్భమున, వారిగౌరవార్థం ఒక అల్పాహార విందొసగిరి.

హిందుపురం, మే 46:— అనంతపురం జిల్లాలో ఉన్నత, మాధ్యమిక పాఠశాలల్లో చదువు హరిజన విద్యార్థులలో నొకరికి సేవామందిరంలో జూన్ నెలనుంచీ భోజనవసతి ఏర్పాటుచేయబడుననీ, ఇందుకు దరఖాస్తులు మందిరంవారికి ఈ 31 లోగా చేరవలసివున్నవనీ మేనేజరుగారు తెలియజేస్తున్నారు.

అమలాపురం, మే 14:— నిన్న మధ్యాహ్నం తాలూకా యువజన సేవకుల సమావేశం కూచిమంచి రామచంద్రరావుగారి అధ్యక్షతను జరిగింది. పొన్నాడ మార్కండేయ రాజుగారు తాలూకా సంఘ ఆవశ్యకతనుగుర్తించి ప్రసంగించిన తరువాత ఒక ఆర్గనైజింగ్ కమిటీ ఎన్నుకోబడింది: ఈ కమిటీకి గారపాటి లక్ష్మీనారాయణగార్ని కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

తిరుపతి, మే 16:— స్థానిక పురపాలక సంఘసమావేశం నేడు ఉపాధ్యక్షులు అబ్దుల్ మజీద్ సాహెబ్‌గారి అధ్యక్షతను జరిగింది గత సమావేశంలో మురుగుకాలువ పనులను నిలుపుదల చేయవలసిందనుటూ గావించిన తీర్మానం మరొకొన్ని తీర్మానాలు రద్దుచేయబడవలసిందని ఏడుగురు సభ్యులు తెచ్చిన తీర్మానం ఆమోదింపబడింది.

అత్తిలి, మే 15:— స్థానిక వేణుగోపాల గ్రంథాలయ ప్రథమవార్షికోత్సవం శ్రీపోతాప్రగడ రామారావుగారి అధ్యక్షతను జరిగింది. లంక వెంకట్రానుశాస్త్రి, ముదపర్తి ఉపేంద్ర శర్మగార్లు గ్రంథాలయమును గురించి వుపన్యసించారు. సుకర్ల విశ్వనాథశాస్త్రిగారి వందనములతో సభ ముగిసింది.

విశాఖపట్నం, మే 16:— స్థానిక పురపాలకసంఘానికి నాలుగవవార్డు సభ్యత్వమునకు ఏర్పడిన ఖాళీకి ఎన్నికలు జూన్ 12 వ తేదీన జరుగుతాయి. 19 వ తేదీ వరకూ నామినేషన్లు వేయవచ్చు. స్క్రూటినీ ఈ 22 న జరుగుతుంది. నామినేషను పట్టిక 26 వ తేదీ ప్రకటింపబడుతుంది. జూన్ 13 న వోట్లు లెక్కింపబడతాయి.

గుడివాడ, మే 15:— కృష్ణాజిల్లా యువజన సంఘవార్షిక సమావేశం కొండపల్లి దశరథ రామయ్యగారి అధ్యక్షతను జరిగింది. చంద్రరాజేశ్వరరావుగారు సభను ప్రారంభించారు. నూతన సంవత్సరమునకు కొండపల్లి దశరథరామయ్యగారు అధ్యక్షులుగా, తాతినేని సూర్యప్రకాశరావుగారు ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడినారు.

పిఠాపురం, మే 16:— ఈ తాలూకా గొల్లప్రోలుగ్రామ చేనేత పారిశ్రామికులు సమావేశమై కొండేటి సుబ్బారావుగార్ని అధ్యక్షులుగానూ తేలు రామయ్యస్వామిగారిని కార్యదర్శిగానూ ఎన్నుకొని, చేనేత కార్మికులకు ప్రభుత్వం కంట్రోలు ధరలకు, నూలు, రంగువస్తువులు సామగ్రిని సప్లయి చేయవలసిందని తీర్మానించారు.

# లేడీవ్యాక్సినేటర్ ఆత్మహత్య

పెనుకొండ, మే 16:

ఈ యూరి స్టేషనకి సబ్ మేజస్ట్రేటు కోర్టుయందు గుమాస్తాగాయున్న, నాగాయణమూర్తి, భార్య అను శ్రీమతి లక్ష్మీదేవమ్మగారి శవము, పడకగదిలో వ్రేలాడుచుండగా నిన్నటిదినం తెల్లవారుజామున 1-30 గంటలకు కనుగొనబడెను. సదరి పమున, సదరీ లక్ష్మీదేవమ్మ, చేద్రాలు గల యొక జాబు కనుగొనబడెను. ఆ జాబునందు "నా చావునకు ఎవరు కర్తలుగారు. ఇదినేనుస్వంతముగాచేసుకొన్నపని. ఈ విషయములో ఎవరునీలాటి చర్య గైకొనకూడదని నా ప్రార్థన" అని వ్రాయబడియుండెను. ప్రొద్దున శవపంచాయితీ జరిగి, త్రాటితో ఉరివేసుకొని, ఆత్మహత్య చేసుకొన్నదని తీర్మానం చేయబడెను. తదుపరి పోలీసువారు శవమును పరీక్షార్థమై గవర్నమెంటు వైద్యశాలకు పంపిరి. అచట డాక్టరుగారు పరీక్ష చేసి "ఉరివేసుకొనడంవల్ల చనిపోయినదని" అభిప్రాయ మొసంగిరి.

సదరీ లక్ష్మీదేవమ్మ, ధర్మవరమున వాక్సినేటరు పనిచేయుచుండెను. వయస్సు 20 సంవత్సరములు. స్వ. వి.

# తిరుపతి గంగజాతర

మే 16:— తిరుపతి గంగమ్మజాతర చాల ప్రాచీనకాలము నుండి జరుపబడుచున్నది. ఈ సంవత్సరం యిది గత మంగళవారం ప్రారంభమై ఈరాత్రిపూర్తియైనది ఈ పుణ్యదినములో అన్ని జాతులవారున్ను కలియుచున్నారు.

వారు పూజించు గంగమ్మకూడ తిట్టుచుందురు గంగమ్మన తిట్టుట యిష్టమట. ఆమెకు ప్రీతియని చెప్పుదురు.

ఇండియాలో ఎచ్చటను తిరుపతిలో జరుగు జాతరలోమాదిరిగా వేషములు అంతగా లేవని జిల్లా మేనియల్లో ఒక తహశీల్దార్ వ్రాసియున్నారు. అది యెట్లున్నను తిరుపతి గంగజాతరలో వున్నట్లు ఎచ్చట "తప్పటలాడు ఉత్సవం" ఉండదేమో!

కడపటిదినము, (ఈదినము) గంగమ్మకు మొక్కుబడియున్నవారు "చప్పరము" అని చెప్పబడు రథమువలెనుండుదాని యెక్కుకొని ఆడుతూ ఊరంత తిరుగుదురు. ఆ చప్పరముయొక్క కొనలందు సూదులుండును. వాటిని కడుపులోను పీపులోను గుచ్చుకొని గడ్డతోకట్టుకొని ఎగురుదురు. బాధయేమియు లేదని చెప్పుచున్నారు.

# కట్టెల సమస్య

కర్నూల్, మే 12:— ఇక్కడ వున్న 16 కట్టెల కొట్లలోను ఘాలుగైరు డిపోలలో తప్ప సరుకు లేదు. కర్నూల్ జిల్లా అడవులు అనంతపురంజిల్లా ఆఫీసరు ఆధీనమొనర్పబడినందున ఈ జిల్లాలో కట్టెల కొరత ఏర్పడినట్లు తెలుస్తున్నది.

## నర్సపురంలో విషమపరిస్థితులు

నర్సపురం, మే 13: కట్టెల ధర నిర్ణయమైనది మొదలు స్థానిక కట్టెల డిపోలలో సరుకు కన్పించుటలేదు. ప్రజలు దైనందిన అవసరములకు కూడ అవస్థలు పడవలసివచ్చినది. రెండుపూటలా అన్నం కండుకొనుటకైనా తగినంతకట్టె దొరకడంలేదు. స్థానికాధికారులింతవరకూ కట్టె సప్లయి అగునట్లు చూచుట కెట్టి ప్రయత్నమూ చేయలేదు.

# ఈనాం రైతుల సభ

బెజవాడ, మే 14:— ఆంధ్ర రాష్ట్ర ఈనాం రైతుల సమావేశం బెజవాడ కమ్మ హాస్టలులో జరిగింది. మద్రాసు శాసన సభా సభ్యులు కొట్రాపర్డ్డ నారాయణరావు, బి. నారాయణస్వామి నాయుడుగార్లు హాజరైనారు. ఇటీవల మద్రాసు హైకోర్టు గావించిన తీర్పునకనుసరించి ఇనాందారులు రైతులనుపెట్టుచున్న ఇబ్బందులను గురించి విచారించి ఈ విషయమై ఎస్టేటులాండు ఆక్టును సవరింపుమని ప్రభుత్వమును కోరుటకు ఒక రాయబారమును పంపుటకు తీర్మానించిరి.

## కీ॥ శే॥ ఏ. వి. నరసింహంగారు

బ్రహ్మశ్రీ ఏ. వి. నరసింహం పంతులుగారు 70 సంవత్సరముల వయస్సున 15-5-44 తేదిని మద్రాసున కాలగతి నొందిరి. వీరు తన జీవితకాలమంతయు ఆంధ్రభాషా సేవచేసి ప్రఖ్యాతి గడించినవారు. శ్రీ భగవద్గీత సాంఖ్యయోగమువంటి ద్విపద కావ్యముగ వ్రాసి పూర్తిగావించిన దివంగతులు. వీరు తన జీవితమును 1899 వ సంవత్సరము పచ్చయప్ప కళాశాలయందు ఆంధ్ర పండితుడుగ ప్రారంభించి, పిదప హిందూ హైస్కూలు, క్వీన్‌మేరీసు కాలేజి, ప్రెసిడెంసి కాలేజీలలో ఆంధ్ర పండితుడుగ నుండిరి. వీరికి ద్రావిడభాషలయందు విశేష పాండిత్యముగలదు. వీరు పెక్కు తెనుగు గ్రంథములను రచించియున్నారు. మద్రాసు యూనివర్సిటీవారు వీరిని 1930 వ సంవత్సరము యూనివర్సిటీ లెక్చరరుగ నియమించిరి.

వీరు తెనుగు బోర్డు ఆఫ్ స్టడీసునందు మెంబరుగను, బి. ఏ. యం. ఏ. విద్యార్థి పరీక్షలకు పరీక్షకులుగను చాల కాలముండిరి.


# రాజా స్నో

మొటిమలను పోగొట్టి అందము నిచ్చును.
వెల రు. 1-4-0.

రాజా స్నో హైక్ అయిల్
సీసా ఖరీదు రు. 2/-



# కంట్రోలు ధరలలో దొరుకును

నార్సోనియా బ్లౌజులు

ఇంగ్లండులో రూ. 1-4 లకు 5 చేయబడినవి.

మహమ్మద్ అహమ్మద్ బ్రదర్స్, కస్టమర్ డీలర్, బొంబాయి. 3.



# పండితారాధ్యచరిత్ర

ద్విపదవాఙ్మయములో అద్వితీయమైన ప్రసిద్ధిగడించినది పాల్కురికి సోమనాథుని పండితారాధ్యచరిత్ర. జానుతెనుగుసౌందర్యమున కిది ఆటపట్టు. అటువంటి ఉత్తమ గ్రంథమునకు నిర్దుష్టమయిన ప్రచురణ మా 'పండితారాధ్యచరిత్ర.' మూలమందలి విశేషములను, గ్రంథవైశిష్ట్యమును, పదిటీకలను కూలంకషముగా సమీక్షించి శ్రీ వా॥ చిలుకూరి నారాయణరావుగారు బహు శ్రమపడి వ్రాసిన బృహత్ప్రీతిక మా ప్రచురణ ప్రత్యేకత్వమును ఇనుమడింపజేయుచున్నది. పండితారాధ్యచరిత్రకు ఇటువంటి ఉత్తమోత్తమప్రచురణ 'సమీపకాలమునందు విస్మరించి,' నేడే ఒక కాపీ తెప్పించుకొని, చూచి, చదివి, జానుతెనుగు నుడికారములను, పలుకుబళ్లను, సౌందర్యమును గ్రహింపుడు.

చక్కని క్వాలిటీలో బైండు. ప్యాకింగు పోస్టేజితో సహా వల రూ॥ 6-4-0

ఆంధ్ర గ్రంథమాల: తపాలా వెట్టె 212: మద్రాసు



# రెక్రూటుమెంటు

బెజవాడ, అనిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసరుగారు దిగువవాటిలో రిక్రూటుమెంటుకు అభ్యర్థులను సందర్శించి సెలెక్టుచేసికొనుటకు దిగువ తెలిపిన తేదీలందు మచిలీపట్టణమునకు వచ్చెదరు.

1. రాయల్ యిండియన్ నేవీ
2. ఇండియన్ ఆర్మీ
3. ఇండియన్ ఎయిర్ ఫోర్సు

ఉద్యోగములో చేరగనే మంచి జీతముతోపాటు, భోజనము, దుస్తులు, నివాస వసతి ఉచితముగా యివ్వబడును.

అభ్యర్థులు తమ విద్యా తదితర యోగ్యతాపత్రములతో హాజరు కావలెను.

| పట్టణము. | సందర్శించు స్థలము. | తేదీలు. |
|---|---|---|
| మచిలీపట్టణము | గ్రాండ్ వెలర్స్ బంగాళా | మే 22, 23, 24, 25, 26, 27 (ఉదయము) |






# భారత వైమానికదళములో నేలపనులు

ఆకాశములో ఒక విమానము యెగురునట్లు చేయుటకు శరీరదార్ఢ్యముండి, విద్యావంతులై పూర్తిగా శిక్షణ పొందినవారు యెంతోమంది కావలెను. భారతవిమానదళము శీఘ్రముగా విస్తృతమగుచున్నది. నేలమీద పనులుచేయువారు చాలమంది కావలసియున్నారు. మీ భవిష్యజ్జీవితావకాశములను పెంపొందించుకొనుటకు యిదే తరుణము. మీరు ట్రెయినింగులోనున్నప్పుడే, మీకు మంచి జీతము, ఉచితముగా నివాసవసతి, దుస్తులు, పుష్టికరమైన ఆహారము, వైద్యచికిత్స, ఆటపాటలకు సదుపాయములు, రైల్వేవారంట్లు యితర సౌకర్యములు, కన్సెషనులు యివ్వబడును.

ఒకసారి మీరు పరీక్షలను విజయవంతముగా ఉత్తీర్ణులైనయెడల ప్రమోషను, జీతము హెచ్చింపు, మీ చురుకుదనము, కష్టపడి పనిచేయు నేర్పుమీద ఆధారపడియుండును.

నాయకత్వమునకు కావలసిన లక్షణములు కలిగియుండి, మంచి శక్తిసామర్థ్యములు కలిగియున్న యెడల, కమీషనుకు మిమ్ములను సెలెక్టు చేసుకొనవచ్చును. భారతవిమానదళములో కొన్ని నేలపనులు యిచట చూపబడినవి.

**1** వైర్లెస్ ఆపరేటర్లు:-వైర్లెస్ పనిముట్లను వాడవలెను. రేడియో పరికరములకు చిన్న మరమ్మతులు చేయవలెను. వారు ఎక్యుములేటర్ చార్జింగ్ యంత్రములు నిర్వహించి, విజువల్ సిగ్నలింగ్ పనిచేయుటకు బాధ్యులైయుందురు. విద్య: మెట్రిక్యులేషన్‌గాని దానికి సమానముగాని. జీతము: ట్రెయినింగు కాలమున అంతా కలిపి నెలకు రు 60/- లు.

**2** మోటర్ వర్కర్లు:—పాత జీవితంలోమాదిరిపనులు చేయవలెను. ఐ. ఎ. ఎఫ్. ట్రెయినింగు సెంటరులో మొదటి తరగతి శిక్షణ యివ్వబడును. పరీక్షలు బాగా ప్యాసయిన అభ్యర్థులు మంచి జీతముమీద నిపుణులైన టెక్నిషియనులుగా తీసికొనబడెదరు. విద్య: మెట్రిక్యులేషన్‌గాని దానికి సమానముగాని, జీతము: ట్రెయినింగుకాలములో అంతా కలిపి నెలకు రు 60/- లు.

**3** యెలెక్ట్రిషియనులు:-యెలెక్ట్రికల్ పనిముట్లు వాడుట, మరమ్మతు చేయుట వీరిపని. ఇది మిక్కిలి బాధ్యతతో కూడుకున్న ఉద్యోగము. విద్య: మెట్రిక్యులేషన్‌గాని దానికి సమానముగాని. జీతము: అంతా కలిపి నెలకు రు 60/- లు.

**4** ఎక్విప్‌మెంట్ అసిస్టెంటులు. పారవృత్తిలో స్టోరుకీపరుపని మాదిరి చేయవలసియుండును. వారి స్వాధీనములో రికార్డులు, పుస్తకములు, ఫారములు, స్టోరేజి, ఐ. ఎ. ఎఫ్ పరికరము లుండుటవల్ల హెచ్చుబాధ్యతగలపని. విద్య: మెట్రిక్యులేషన్‌గాని దానికి సమానముగాని. జీతము: అంతా కలిపి నెలకు రు 65/- లు.

వారు ఆకసమున విమానములలో యెగురుటకు తోడ్పడుదు. ఐ. ఏ. ఎఫ్.

keep them flying I·A·F

దిగువ తెలిపిన జాబితాలో యే రిక్రూటింగు ఆఫీసుకైనా వ్రాసికొనుడు:—

దక్షిణపు యేరియా:

కుబ్బన్‌రోడ్, బెంగుళూరు.
పుదుప్పేట లైన్సు, మౌంట్‌రోడ్ పోస్టాఫీసు, మద్రాసు.
అవనాసీరోడు, కోయంబత్తూరు.
మధురరోడ్, తిరుచునాపల్లి.
భారత్ బిల్డింగ్, రైల్వేస్టేషన్ రోడ్, తిరువేంద్రం.
"సోహాబ్ మేనర్" బందరురోడ్, బెజవాడ.
శ్రీ రామవర్మ క్లబ్ బిల్డింగ్సు, యెర్నాకులం.

ఆయుర్వేద ఔషధములు

శాస్త్రోక్త గుణవంతములైన సమస్త ఆయుర్వేదౌషధములు దొరుకును.

చరకాశ్రమము

92, పట్నంబజారు :: గుంటూరు.

మంచి కమీషనుపట్టియిచ్చి గలవు.

* అన్నిచోట్ల ఏజంట్లు కావలెను.



ఉచిత సలహా

పండిత ఇ. ఎస్. గోపన్

ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్సచేయుదురు.

గోపన్ కాయసిద్ధి మకరధ్వజము

బలము, ధాతుపుష్టి నిచ్చునదిగ వుపయోగించుదురు.

టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్.

తపాలపెట్టె 278,

మ్యూగు :: మద్రాసు.



హిమాలయన్ టూత్ పౌడర్




టూత్ పేస్టువలె బ్రష్‌తో వాడవచ్చును. దీనిలో సీమసున్నం పొడి లేదు. దంతవైద్యులు ఆమోదించినది. దంతవ్యాధి, చిగుళ్లనుండి రక్తం కారుట, నోటిదుర్వాసన వగైరాలు పోగొట్టును. ప్యాకెట్లలోను, సీసాలలోను దొరకును.

హోల్ డిస్ట్రిబ్యూటర్లు:

యూనివర్సల్ యేజన్సీస్,

4, బందరు వీధి, మద్రాసు.

ఆంధ్రజిల్లాలన్నిటిలోను ఏజంట్లు కావలెను.



ఆరోగ్యకరులకోసం, సత్తువకలవారికోసం, దగ్గుకు, జ్వరానికు, రక్తహీనతకు, నీరసానికు, ఆకలిలేకపోతే, నాణ్యం మెరుగైన మూరదు. ఏ లోపమైనాసరే, విడ్డలను అరోగ్యంగా వుంచుతుంది.

SUNSHINE Glaxo

సన్‌షైన్ గ్లాక్సో

శిశుసంరక్షణపిదుట గురించిన పుస్తకము 4 అణాల స్టాంపులకు పంపబడును. పేరు, అడ్రసు రాసి అక్షరములతో దిగువబోటికి వ్రాయుడు. హెచ్. జే. పాకర్ అండ్ కో. లిమిటెడ్., పోస్టుబాక్సు నెం. 202, బొంబాయి.


# సంపూర్ణ స్వాతంత్ర్యంనుంచి పాకిస్థాన్‌కు

## లీగ్ ఆశయాల పూర్వ: మజ్లీకార్యదర్శి విమర్శ

న్యూఢిల్లీ, మే 17:

నూతనముగా స్థాపింపబడిన అఖిల భారత ముస్లిం మజ్లిస్ సంఘ్యాధ్యక్షులవారు ఏ ఎస్ ఖ్వాజాగారొక ప్రకటన గావించుచు మన జాతీయవాదులను ముహమ్మదీయులు తమకొక ప్రత్యేకపక్షము నేల ఏర్పరుచుకొనవలెనియంబిరో తెలుపుచున్నారు. వారి ప్రకటనలో ఈక్రింది విషయములు కలవు: ప్రత్యేకపార్టీ నొకదాని నేర్పరుపవలసినదియు, లీగులోచేరి లోపలినుండి దానిని వశపరుచుకొనవలసినదనియు జిన్నా మిత్రులు కొందరు మమ్ము ప్రోత్సహింపబ్రయత్నించిరి. ఇందులకు మేమొక అక్షేపణ గావించితిమి. లీగువారు తమ ఆశయమును సంపూర్ణ స్వాతంత్ర్యమునుండి పాకిస్థానుకు మార్చి పాకిస్థానును నిర్వచింపనిరి. ఇట్టి స్థితిలో న్యాయబుద్ధులవారెవ్వరును లీగు ప్రమాణపత్రములు సంతకముచేసి జిన్నాను అధికారమునుండి తొలగింపదాని లోనికి ప్రవేశముపొంద వీలులేదు' అని చెప్పితిమి. ఇందుకు వారు సమాధానమొసంగజాలక పోయిరి. జాతీయవాదులగు ముహమ్మదీయులకు వ్యక్తులతో నెట్టి సంబంధమూ లేదు.

కాబట్టి మా ఆశయముల యెడల అభిమానము కల ముహమ్మదీయులందరు మజ్లిస్ సంఘములో చేరవలెనని కోరుచున్నాను. ఈ సంస్థకు నిశ్చితమైనట్టి రూపు, బాగుగా నిర్వచింపబడినట్టియు ఆశయములు కలవు. ముస్లిమ్ ప్రజలను మోసగించగల అర్థంలేని ఊతపదాలు లేవు. సత్యమునకు, న్యాయమునకు, త్యాగమునకు మేము కట్టుబడియున్నాము. ఏ నాయకునికో, ఏ పక్షమునకనో మజ్లిస్ సంఘమువారు అడ్డు తగులరు. వారు చేసికొనగోరు రాజీకీ ఆటంకములు కలిగింపరు. కాని మౌలికాంశములను అంగీకరింపని యెట్టి పరిష్కారమును మేము ఆమోదింపజాలము. ఆ ప్రయత్నమును మేము అడ్డుకొనగలము.

## బర్మాయుద్ధం

1 వ పేజీ తరువాయి

వాత మళ్లీ వచ్చి ఈ విశాల భవనంలో ఆ గదినుంచి ఈ గదికీ, ఈ గదినుంచి ఆ గదికీ తరుముతూ, దొడ్లోకి కొట్టేశాం. అక్కడనుంచి వాడు టెన్నిస్ కోర్టులోకి వెళ్లాడు. ఈలోపున మన ఫిరంగిదళం ఆయన బంగాళాను ఎగురగొట్టేసింది. తుదకు మిలిటరి ఇంత పెద్ద భవనానికి ఒక్కప్రాగచూపినస్థభం మాత్రం ఒకవారం రోజులు వాళ్ళు టెన్నిస్ కోర్టులో కూర్చుని అగ్నిగోళాలు గుప్పుతూవచ్చారు. వాడు ఆక్రమించుకున్న ఒక సెల్లార్లకు మనవాళ్లు కష్టపడి మళ్లీ మన బంగాళా ప్రాంతాన్ని మనకు దక్కించినము

### అధికార ప్రకటన

కొహిమా చుట్టుపట్ల నిన్న పెద్ద సంరంభ మేమీ జరుగలేదు. మనం పట్టుకున్న స్థానాలు గట్టిచేసుకుంటున్నాం. ఇంతవరకు శత్రువు తిరుగుదాడి ప్రారంభించలేదు. ఆగ్నేయ ఆసియా కమాండు ప్రకటన తెలుపుతోంది.

### ఇంఫాల్ రంగం

కంగ్లా టాంటి తూర్పున మన సేనలు విశాలప్రదేశాన ముందుకు పోయినయి. తారకిల్లిన శత్రుసేనల దట్టించినయి. రస్తాపైవేసిన ఆటుకొల సమీపంలో పెద్ద నిరోధం వచ్చింది. పెద్దగానగూడవచ్చి మన పురోగమనాన్ని నిలవరించింది. మొన్నను ఇంఫాల్‌పై పెద్ద విమానయుద్ధం జరిగింది. 24 శత్రు విమానాలు రెండుముతాలుగ దాడివచ్చినయి. మూడు శత్రువిమానాలను నాశనంచేశాం. పన్నెండింటిని చెడగొట్టాం. మనకు మటుకు అకంతైనా నష్టం కలగలేదు. టామూ మీదుగా ఇంఫాల్ మీంచి కొహిమావైపుకు ఈ విమానాలు పోతూ వుదయం 7 గం॥ [illegible] తాల ఇక్కడకు వచ్చినయి. 10 నేల అడుగుల ఎత్తున యుద్ధం జరిగింది. శత్రువిమానాలు తప్పికోజూచినయి. గాని శత్రువిమాన శ్రేణిని భగ్నం చేశేశాం. ఇంఫాల్ నైరృతిమంచి మళ్లీ 10 గంటలకు ఇంకోసారు వచ్చినయి. ఈ దఫా కొహిమాప్రాంతంలో రెంటిని నాశనం చేసి చేడగొట్టాం.

### బిషణ్‌పూర్ రంగం

పోట్సంబంలో నైరృతి భాగంలో శత్రువు ఇంకా పట్టుకువూసులాడుతున్నాడు. 800 మందిని చంపాం. మూడు ఫిరంగులు పట్టుకున్నాం అని అధికార ప్రకటన. ఆ. ప్రె. యుద్ధవిలేఖరి కాంజా కెట్ ఇల్లా వ్రాస్తున్నాడు. పోట్సంబాను పట్టుకొన్న గుర్ఖాసేనలు టెడ్డింగ్ దగ్గర మరోగట్టి స్థావరాన్ని పట్టుకొన్నయి. చంద్రోదయంవరకు మనసేనలు బయటకొసినయి. తూర్పారే వేళ గాలికోసం వాడు బయటకు వచ్చేసరికి గుర్ఖాలు వుండటంచూసి శత్రువులు విస్తుపోయారు. బాహా బాహి ముష్టామష్టి పెద్ద యుద్ధం జరిగింది. శత్రువులు పలాయన మంత్రాన్ని జపించి నైరృతిదిశను పోయి కూర్చున్నారు. ఒక వారంరోజులుగ ఈవూరిపై యుద్ధంజరిగింది. మూడువంతులు మన చేతుల్లోపడింది. కొండల్లో కూర్చొని శత్రువు గుండ్లబాగా గుప్పిస్తున్నాడు. ఆఫీసర్లు గంటకాలకు దెబ్బతగిలింది. ఆఫీసర్లు మటుకు పాతాళగృహంలో భద్రంగానే వున్నారు.

### మోగాంగ్ రంగం

మాల్కాంగ్ దక్షిణాన కామియాంగ్ పోయే పెద్దరస్తాను 22 వ బ్రిగేడ్ సేన నిన్న ఛేదించింది. ఈ విధంగా ఆ ప్రాంతాన కట్టుపడ్డ శత్రువులపై వుచ్చు బిగిసినట్లే శత్రువుభీకరంగా పోరాడాడుగాని చాలా సరంజామా వదిలి పారిపోయాడు. కూకు కొండల్లోని టరాంగ్‌పై ఆగ్నేయదిశ నుంచి మనసేనలు దాడిచేసినయి. టరాంగ్ మాంగ్ పశ్చిమాన ఒకమైలు నడిచాం. మోగాంగ్ పశ్చిమాన మాన్సంప్రాంతాలలో గస్తీదళాలు సాగుచున్నయి. శత్రువు చప్పని దెబ్బ ఒకటి కొట్టాడు. టియాంజప్‌లో మిట్కినా రస్తాపై మనసేనలు దాడి చేస్తున్నయి అని ఆగ్నేయ ఆసియా కమాండు ప్రకటన చెబుతోంది.

### ప్రజామండలి నాయకుని విన్నపం

దిబ్రూఘర్ నుంచి మణిపూరుప్రజామండలి నాయకుడు బిరావతసింగ్ గారీ హెచ్చరికను చేస్తున్నాడు. భారతనాయకులందరు కలసి శత్రువును ఎదుర్కొవాలి. శత్రువు మా మణిపూరును అపవిత్రం చెయ్యదలచుకున్నాడు. ఇంఫాలుమైదానమంతా రక్తవరదలు ప్రవహింపజేస్తున్నాడు వారికి గ్లాసెడు నీళ్లయినా ఇవ్వరాదని నా విన్నపం

## ఇటలీ యుద్ధం

1 వ పేజీ తరువాయి

సముద్రతీరమునకు పోవుతోడు పిగ్నటారోలో మీదుగా పోవుచున్నది.

### మిత్రసేనలు హిట్లరుశ్రేణి సమీపి చుచున్నవి

విశేషకి దక్షిణమునకున్న శ్రేష్ఠస్థావరములన్నియూ మిత్రసేనల వశమైనవి. అయిదవ సేన యందలి ఫ్రాన్సు సేనలు ఆసోనియనుండి పశ్చిమంగ పురోగమనం సాగిస్తు హిట్లరు రక్షణ శ్రేణులను సమీపిస్తున్నవి. ఇంకను దక్షిణపు దిక్కున అమెరికా సేనలుకూడ హిట్లరు లైను సమీపించుచున్నవి. హిట్లరు లైనులో ఒక ప్రధాన కేంద్రము ఎస్పోయిపైకి ఫ్రాన్సు పైకులు దాడి సలుపుచున్నారు తాము నిర్ణయించుకొనిన కార్యక్రమము ప్రకారమే యుద్ధము సాగుచున్నట్లుగను, పశ్చిమసేనలు మిత్రసేనలకే అనుకూలముగనున్న పనియు దూటుకు ప్రత్యేకంలేఖరి వ్రాయుచున్నాడు. ఈ యుద్ధంలో మిత్రసేనల వశమైన ప్రదేశపు విస్తీర్ణం అంతే ముఖ్యమైన విషయం కాదనియు, ఇటలీలో జర్మనీసేనలను నిరుపయోగమొనర్చుటకు వాటిని విచ్ఛిన్నమొనర్చుట ఈ యుద్ధపు లక్ష్యమనియు చెప్పవచ్చును.

### నిర్భేద్యమగు హిట్లరుశ్రేణి

అన్నివిధముల నిర్భేద్యమైనదిగ చెప్పబడుచున్న హిట్లరు రక్షణశ్రేణిగూర్చి అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి ఎ. కె. కురాషిగారీ క్రింద వివరములు తెలుపుచున్నాడు:—

హిట్లరులైను అన్నివిధముల ఉత్కృష్టమైన రక్షణశ్రేణిగ పరిగణింపబడుచున్నది. ఈ రక్షణశ్రేణి కాసినోకు పశ్చిమంగ ఒక మైలు దూరమున నున్న పర్వతప్రాంతాలలో ప్రారంభ మగుచున్నవి. బిశిలోయలోని ఫ్రీడిమాంటి, అక్విన్నో, పాంటికార్వో సాన్ అలిబియ, అను నాలుగు ప్రధాన నగరములమీదుగ సముద్రమువరకు వ్యాపించియున్నది. ఈ ప్రదేశ మంతయు పర్వతమయమై యున్నది. అందుచే టాంకీలను అధికముగ ఉపయోగించుట కష్టమగును. అంతేకాక టాంకీలు దాటుటకు వీలులేని అఘాతములు అచ్చటచ్చట త్రవ్వబడియున్నవి. నేలగనులు ముండ్లకంచెలు వరుసన నాటబడియున్నవి. ఉన్నత ప్రదేశములందు మరఫిరంగీ లుంచబడినవి. దాడి వచ్చు విరోధి సైన్యములపై ఈ ఉన్నత ప్రదేశములనుండి అగ్నివర్షము కురిపించవచ్చును ఈ రక్షణశ్రేణులకు ముందు వైపుగ ఏర్పాటు చేయబడిన సంరక్షణము రక్షణశ్రేణిలోని సైనికులకు భద్రతనొసగుచున్నవి.

## జర్మనులు కాసినో ఖాళీచేసిరి

లండను, మే 18:

చేటి దినం ఉదయం జర్మనుసేనలు కాసినోనగరాన్ని ఖాళీ చేసినట్లు జర్మను న్యూస్ ఏజెన్సీ వారొక వార్త ప్రచురించిరి మార్షల్ కెస్సెల్రింగుగారు కాసినో రంగంలో యున్నట్లు మరొక వార్త వచ్చినది

## గాంధిజి

1 వ పేజీ తరువాయి

వీటికి కొంకిపురుగులనే పేరు వచ్చింది. మానవదర్శనాల ద్వారా ఈ పురుగులగర్భాన్ని పిల్చివేసేవి. గోజుకు ఒక ఘనపు సెంటిమీటర్‌లో 5 వంతు రక్తాన్ని ఒక్కొక్కపురుగు పీల్చుతుంది."

### 'చెప్పులు లేకుండా నడిస్తే ఈ వ్యాధి వస్తుందట'

ఈ కొంకిపురుగుల వ్యాధిని గురించి "బొంబాయి క్రానికల్" పత్రిక ఇలా వ్రాస్తున్నది:

"కాళ్లకు చెప్పులులేకుండా నడవనట్లయితే, ఈ వ్యాధి మనుష్యులలో వ్యాపిస్తుంది. కొంకిపురుగుల వ్యాధి వున్నవాళ్లు విసర్జించిన మలంమీద పొరపాటున చెప్పులులేకుండా నడవనట్లయితే, మంచివాళ్లకి కూడా ఈ వ్యాధి వస్తుంది.

వార్ధాలోవుండగా మహాత్ముడు కాళ్లకు జోడులేకుండా నడవడంవలనే కాబోలు బహుశా ఈవ్యాధి అక్కడ వచ్చివుండవచ్చు. పురుగులవల్లనే ఆయనలో రక్తహీనత ఏర్పడి వుంటుంది.

### 'మూత్రకోశంబాగా పనిచేస్తున్నది'

బొంబాయి, మే 18:

"మహాత్మాగాంధి నెమ్మదిగా క్రమక్రమంగా ఆరోగ్యం కోలుకుంటున్నారు" అని నేడు డాక్టర్ గిల్డర్, సుశీలనాయర్ గారు ప్రకటించారు.

మహాత్ముని రక్తం పరీక్షింపగా మూత్రకోశం ఇరువరలోకంటే బాగా పనిచేస్తున్నటు తెలిసి: దనికూడా ఆ ప్రకటనలో డాక్టర్లు తెలియజేస్తున్నారు.

## చైనా పత్రిక ఎడిటర్ ఆగమనం

బొంబాయి, మే 17:

"టు-కుంగ్-పావ్" అనే చైనా పత్రిక ఎడిటర్ చాంగ్‌సన్ న్యూయార్కు వెళ్లుతూ గాంధిజీవద్దకువచ్చి ఈరోజు ప్రార్థనసమయంలో మహాత్ముని వద్ద వున్నాడు.

## మదరాసు గవర్నరు ఏడీకాంగ్

మదరాసు, మే 18:

భారత పోలీసుశాఖకు చెందియున్న శ్రీ ఏ. వి. పాత్రోగారిని మదరాసు గవర్నరుగారు తన గౌరవ ఏడీకాంగుగా నియమించారు.

## న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, మే 17:

న్యూయార్కు ప్రత్తి: మే —

జూలై 20·74/20·74 అక్టోబరు 19 99
19 99 డిశెంబరు 19·74/19·74 జనవరి
19 66/19·66 మార్చి 19·50 / 19·51
మే 19·29 / 19 30
మిడ్లింగ్ హోజరు 21·68
జూలై (గరిష్టధర) 20-82
(కనిష్టధర) 20-73

### జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల 20·75
నిన్న ,, 20·64
నేటి ముగింపు వెల 20·74
నిన్న ,, 20·76

### బొంబయి ధరలు

బొంబయి, మే 18:

జరిలా ప్రత్తి నిన్నపాయంత్రం నేటిమధ్యాహ్నం

| | | |
|---|---|---|
| మే | 417-8 | 415 0 |
| జూలై | 431-12 | 430-8 |
| సెప్టెంబరు | 441-0 | 440-4 |
| పెండి హోజరు | 137-10 | 137-6 |
| ,,సెటిల్మెంటుబటువాడా | 136-10 | 136-2 |
| బంగారు హోజరు | 75-5 | 75-2 |
| ,,సెటిల్మెంటుబటువాడా | 75-5 | 75 2 |
| పవరము | 51-12 | 51-12 |

## మదరాసు రేడియో

మే 19 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 యస్. పి. సీతాలక్ష్మి మ॥ 1-0 స్త్రీలకై ప్రసారం (తెలుగు) 1-40 2-30 శిశువులు, 3-0 సా॥ 4-30 సి. వి. రామసుబ్రమణ్ 5-30; రా॥ 8-0 రాజమాత్రి సీరయ్య (వీణ) 7-10 రా॥ 10-0 యస్. రాజుబ్రహ్మయ్య, 7.45 కొత్తపనవల (విశ్వనాథ సత్యనారాయణ)

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-0; తెలుగులో వార్తలు. సా॥ 6-50 [illegible] 7-10 గ్రామీణులకై తెలుగులో ప్రసారం 9-30 బ్యూహన్సు విజయం. శ్రీ వి. ఆనుమూర్తిగారు తెలుగులో హాస్యం.


పేనవిలో మీ గొంతుయెడ ప్రత్యేక శ్రద్ధ వహించండి

మీ గొంతులోని నరములు బలహీనమైనవి వ్యాధి వాహకమైన ఘోషవల్ల కల్గును. కనుక ప్రత్యేకించి గొంతు రాసినట్లయిన పెప్సు అను కమ్మటిరోధకములును, ఆక్రమణీయములును అను ప్రత్యేకతలుగల పెంటనే నిరోధించుండి పెప్సు మీ నోటిలో కరుగగనే పరిమళముగల ద్రవముగా పుట్టించును. అది ఊపిరితో బాటు మీ శ్వాసకోశములలోనికి చొచ్చును. ఆవిధంగా పెప్సునొప్పి నొందిన గొంతునరములు బాగు నుపశమింపజేసి మంట తగ్గించి, క్రిములను చంపివేయును. పెప్సు గ్లాస్ సీసాలలో వ్యాకింగుచేయబడి సీలుచేయబడును. కార్కుస్క్రూ, ఉపయోగించు విధానం గూడ పంపబడును.

ఏజంట్లు:— పెప్సర్సు డాడా ఎండ్ కో., పి. టి. ముదిలియారు.

ఎల్లప్పుడు పెప్సు వాడండి

PEPS

విషనివారక ఆఘ్రాణ గుళికలు.

చెల్లమ్ము

నిజమయిన హూసలు జాతిరత్నాలలో క్రొత్తదనము

★ శుద్ధమైన సయాం కెంపులు ★

నేర్పుగల పనివారిచే పూసలుగా చేయబడి, సైజులలో పాలిష్ చేయబడినవి. మా స్వంతపరిశీలన, పర్యవేక్షణముక్రింద మా వర్క్‌షాపులో తయారుచేయబడినవి.

పరిశుద్ధతకు నాణ్యతదనమునకు గ్యారంటీ ఇవ్వబడును. ఆర్డరునుబట్టి గొలుసులుగాను, నెక్‌లేసులుగాను చేసి ఇవ్వబడును. నాణ్యతదనంకోరువారికిదే తరుణము.

ఒకసారి వాడి చూడుడు.

ఒక్కొక్క పూసకు వెల

పెద్దసైజు రు. 0-12-0 మధ్యసైజు రు. 0-8-0 చిన్నసైజు రు. 0-4-0

షరా:—మేము అన్నివిధములయిన వజ్రములు, బంగారునగలు తయారుచేసి యివ్వగలము.

కే. పి. చెల్లం చెట్టియార్ సన్స్,

డైమండ్ - జూయలర్స్,

హెడ్ ఆఫీసు:—49, విన్నచెట్టిస్ట్రీట్. బ్రాంచి ఆఫీసు:- 371, బిగ్‌బజార్ వీధి.

Tel : Chellam తిరుచినాపల్లి.



A "PARKER" PEN FREE

"Rose Shine" is an excellent wonderful tonic for health Vigour and Vitality. If you are weak and run down to old age in 30, 40 put this great scientific invention to the test. It will make you a man of true spirit, healthy and full of driving force. Try today and enjoy real pleasure of life. No price for youth and no youth for price. Price Rs. 3/8/- Postage free. Simply to popularise in all over India, a Parker Fountain Pen England made with 14 Ct. Gold Nib, will be given to first few purchasers of every town who will distribute our handbills in the town according to the fixed instructions which we send with the medicine in the V. P. Parcel. NOTE:- Before taking delivery of medicine see the remark of "First purchaser" on the V. P. P. Parcel, so that you may be entitled to get the pen free. Send order today for medicine 'Rose Shine" as tomorrow may be too late. Such chance comes rare in life. Write in English only, order to:— 6 (2-56)

The Manager, MANCHANDAY & CO., Ferozepore City (N, India).



Speed up HEAVY DUTY Engines WITH K BRAND

ఒరుపులకు నిలచు లోహము

K 1. మోటారుకారు బేరింగ్స్ లాంటి ఎక్కువ స్పీడు ఇంజనులకు శ్రేష్ఠము.

K 2. గొప్ప స్పీడులో పోయే ఇంజనులకు గట్టిదైన లోహ మిశ్రమము.

K 3. ఈ తరగతిలో చెప్పుకోతగ్గ, గొప్ప పనితనం గల మంచి లోహ మిశ్రమము. మధ్య తరగతి బేరింగ్ ఇంజనులకు మంచిది.

K 4. చాలచౌక. మంచి పనితనముగలది. పట్టిరాగి మిశ్రమము. బియ్యము, పిండిమరలకు మంచిది.

K x అందరికి తెలిసినదే. చౌక. తణిపీ పొందిన పనితనంగలది. నెమ్మదిస్పీడు బేరింగులకు మంచిది. స్పెషల్ కండిషనుకు, ఒరుపులు, శీలోష్ణస్థితికి తగినవిహాడ కలవు.

K BRAND

'కే' బ్రాండ్ మిశ్రమములు

మిగతా కె బ్రాండ్ మిశ్రమములు, రాగి, ఇత్తడి, సీసము, పైపు లోహము, ఒరుసుకు పోనటువంటి లోహము దీనిక్రిందకే వచ్చును.

పై ప్రచురింపబడిన లోహ మిశ్రములు కోరిన పంపబడును.

కమని మెటల్ రిఫైనరీ అండ్ మెటల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.,

జయపూర్.

(జయపూరు స్టేటులో స్థాపింపబడినది)

ది. బి. సి. ఐ. రైల్వే.

Discriptive folders on any of the above alloys will be supplied on request, to Bombay Office, Devkaran Nanjee Building, Elphinstone Circle, Fort, Bombay Tel. No. 30586





భారత్ ప్రొడక్షన్సువారి గొప్ప చిత్రము

తెలుగులో

సర్కస్ కింగ్

(CIRCUS KING)

బ్రిజ్‌రాణి, బాటురావు, వరలక్ష్మి, సరోజిని, మేదూరి మొదలైన సుప్రసిద్ధ నటీనటులు పాల్గొన్న ఉద్రేకపూరితమగు చిత్రము.

ఆంధ్రదేశములో శీఘ్రము విడుదలకై వేచియుండుము.

డిస్ట్రిబ్యూటర్సు: గుడ్విల్ పిక్చర్సు కార్పొరేషన్.



అగ్ని, మోటారుకారు భీమాకు

యునైటెడ్ ఇండియా

ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

టెలిఫోన్ : 4241

Grams : "UNIGEN"

పోస్టుబాక్సు : 1207.


Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T.Madras.